





విజయవాడ నాన్‌స్టాప్ కౌంటర్ వద్ద వర్షపు నీరు

పెట్రోల్ బంకు వద్ద ఇలా..

# వసతుల్లేని బస్టాండ్

గుడివాడ బస్టాండ్‌లో వసతులు లేమి కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. గత పాలకులు చేసిన తప్పిదాలు ప్రయాణికుల పాలిట శాపాలుగా మారాయి. ఆర్టీసీ బస్టాండ్‌ను సుందరంగా తీర్చిదిద్దుతామని మాజీ మంత్రి నాని బీరాలు పలికి తుస్సుమనిపించారు. గ్యారేజీ వరకు నిర్మాణం చేపట్టి, బస్టాండ్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి శిలాఫలకం వేసి మరిచారు. ఆర్టీసీ అధికారులు వ్యవహరిస్తున్న తీరు చాలా దారుణంగా ఉంది.

## గుడివాడ బస్టాండ్ ఆవరణలో వర్షపు నీరు నిల్వ

- సమయానికి బస్సులుండవు
- బస్ పాస్ కౌంటర్ ఎప్పుడూ మూసివేతలోనే..

**గుడివాడ :** గుడివాడ డిపో గ్యారేజీని పూర్తి చేసి గత పాలకులు ప్రారంభించారు. బస్టాండును నూరు శాతం అభివృద్ధి చేసేసినట్టు మాజీ మంత్రులు పేర్ని నాని, కొడాలి నానిలు బిల్డప్ ఇచ్చారు. క్షేత్రస్థాయిలో వచ్చి చూస్తే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అవగతమవుతుంది.

**• విజయవాడలో గుడివాడ బస్సుల కరువు**

రోజుకు 20 పల్లె వెలుగు, 16 నాన్‌స్టాప్ బస్సులు విజయవాడకు తిరుగుతున్నాయని ఆర్టీసీ అధికారులు పేర్కొంటున్నారు. వాస్తవంగా అవి సరిపోవడం లేదు. సరిపడా బస్సులు నడపడంలో ఆర్టీసీ అధికారులు విఫలమయ్యారు. ప్రతిరోజూ వివిధ పనుల నిమిత్తం గుడివాడ నుంచి విజయవాడకు సుమారు 7000 మంది ప్రయాణిస్తారు. వీరిలో విద్యార్థులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో ఉన్నారు. వీరు తిరుగు ప్రయాణంలో నరకాన్ని చూస్తున్నారు. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 7 గంటలకు విజయవాడ నుంచి గుడివాడ వచ్చే బస్సులు నామమాత్రంగానే ఉన్నాయి. దీంతో విద్యార్థులు, ఉద్యోగస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. బెంజ్ సర్కిల్, ఆటోనగర్‌ల వద్ద నిలబడి బస్సుల కోసం ఎదురుచూపులు చూస్తున్నారు. గత్యంతరం లేక ఆటోలు, ట్యాక్సీలను ఆశ్రయించి జేబులు గుల్ల చేసుకుంటున్నారు. గంటల తరబడి ఎదురుచూపులు తప్పడం లేదు. బస్సులు లేవంటూ ఎవరైన గుడివాడ డిపోకు ఫోన్ చేస్తే సమాధానం సరిగ్గా రాదు. పాసులున్న విద్యార్థులు ఉద్యోగస్థుల పరిస్థితి ఆగమ్యగోచరంగా ఉంది.

**• చిన్నపాటి వర్షంతో మునక**

దశాబ్దాలుగా ఉన్న బస్టాండ్ మునక సమస్యను పరిష్కరించడంలో ఆర్టీసీ అధికారులు విఫలమయ్యారు. డిపో గ్యారేజీని ఏడు అడుగుల మేర మెరక చేశామని ఆర్టీసీ అధికారుల తెలుపుతున్నారు. గ్యారేజీలో అంతర్గత డ్రైనేజీలను నిర్మించడం మరిచారు. దీంతో గ్యారేజీలో ఉన్న బస్సులను కడిగిన నీరూ, ఇతర అవసరాలకు వాడే నీరూ బస్టాండ్‌లోకి చేరుతోంది

**• ప్రయాణికుల ఇక్కట్లు తీరనివి**

బస్టాండ్‌లో నూజివీడు, ఏలూరు వైపు వెళ్లే ప్లాట్‌ఫారంలు అవుట్‌గేట్‌కు దగ్గరలోనే ఉండగా, మరోవైపు ఉన్న విజయవాడ, భీమవరం, మచిలీపట్నం వైపు వెళ్లే ప్లాట్‌ఫారంలకు మురుగు నీటిలో వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. మోకాళ్లోతు నీటిలో నిలబడి బస్సుల కోసం వేచి చూస్తున్నారు. వర్షాకాలం వస్తే ప్రయాణికులు బస్టాండ్ అంటేనే భయపడిపోతున్నారు.

**• తెరుచుకోని బస్‌పాస్ కౌంటర్**

బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన బస్‌పాస్ కౌంటర్ ఎప్పుడు తెరుచుకుంటుందో తెలియని పరిస్థితి. ప్రైవేట్ సంస్థలకు బస్‌పాసుల జారీ అనుమతినిచ్చారు. దీంతో వారు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఎవరైనా ఫోన్ చేస్తేనే వచ్చి పాసులను జారీ చేస్తున్నారు.

**• ఎప్పటికి పనులు ప్రారంభిస్తారో**

రూ.9.85 కోట్లతో డిపో గ్యారేజీని నిర్మించారు. కానీ అంతర్గత డ్రైనేజీ వ్యవస్థను మరిచారు. దీనికోసం ఏడాదిన్నర పాటు సమయం పట్టింది. రూ.13 కోట్లతో రెండు ఫేజ్‌లలో బస్టాండ్ అభివృద్ధికి చేయాలని ఆర్టీసీ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు. మొదటి ఫేజ్‌లో భాగంగా రూ.7 కోట్లతో టెండర్లు పలిచారు. వారం రోజుల్లో పనులను ప్రారంభిస్తామని చెప్పి ఏడాది గడిచింది. ఈ ఫేజ్‌లో చేపట్టే పనులు ఎప్పటికి ప్రారంభమవుతాయో తెలియని పరిస్థితి నెలకొంది.

### ఎమ్మెల్యే వెనిగండ్ల దృష్టి సారించరూ..

బస్టాండ్‌లో వసతులు లేమి, అధికారుల నిర్లక్ష్య ధోరణి, సరిపడా బస్సులను నడపకపోవడం, విజయవాడ నుంచి మధ్యాహ్నం తరువాత బస్సు సర్వీసు లేకపోవడం, ఈ విషయమై ప్రశ్నిస్తే కనీసం సమాధానం చేప్పే వారే లేకపోవడం వంటి సమస్యలు గుడివాడ బస్టాండ్‌ను వేధిస్తున్నాయి. గత ప్రభుత్వ హయాంలో మొదటి ఫేజ్‌లో బస్టాండ్ అభివృద్ధికి కేటాయించిన నిధులు ఉన్నాయా లేక మురిగిపోయాయా అనే అంశాన్ని పరిశీలించాలి. బస్టాండ్ అభివృద్ధికి ఎమ్మెల్యే వెనిగండ్ల దృష్టిసారించాలని ప్రయాణికులు, ప్రజలు కోరుతున్నారు.

---

నీటిపారుదల అధికారులు నిర్లక్ష్య వైఖరి కాలువ శివారు ప్రాంతాలకు పెనుశాపంగా మారింది. ప్రకాశం బ్యారేజీ నుంచి లక్షలాది క్యూసెక్కుల నీరు సముద్రం పాలవుతున్నా, తీరం వెంబడి పంట భూములకు సాగు నీరు ఇవ్వడం లేదు. మచిలీపట్నం మండలం పక్కనే ఉన్న కృష్ణానదిలో నుంచి వరద నీరు కళ్లెదుటే సముద్రంలో కలిసిపోతున్నా పంట కాలువలకు చుక్కనీరు విడుదల చేయడం లేదు. శివారు ప్రాంతాలకు సాగునీటిని విడుదల చేయకుండా అధికారులు నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు. శివారు ప్రాంత భూములకు సాగునీరు విడుదల చేయలేదని, కాలువల్లో చుక్కనీరు లేదని, ఇప్పటి వరకు నారు మడులు పోయలేదని శనివారం ఉదయం మంత్రి కొల్లు రవీంద్ర టీడీపీకి చెందిన క్లస్టర్ నాయకులతో నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో ఫిర్యాదు చేశారు. నీటిపారుదలశాఖ అధికారుల తీరుపై మంత్రికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు కూడా చేశారు.



బందరు మండలం కోన గ్రామం వద్ద నీరులేని 9/7వ నెంబరు కాలువ (ఇన్‌సెట్‌లో) తుమ్మలచెరువు గ్రామంలో దమ్ముచేసిన పొలాల్లో నీరు లేని దుస్థితి

# చివరి కష్టాలు!

## శివారు ప్రాంతాలకు సాగునీటి విడుదలలో నిర్లక్ష్యం

- నీరు రాకపోవడంపై మంత్రి కొల్లు రవీంద్రకు కోన, తుమ్మలచెరువు గ్రామాల రైతుల ఫిర్యాదు
- సాగు, తాగునీరు విడుదల చేయాలని టీడీపీ నాయకులకు కోనపాతేరు రైతులు వేడుకోలు
- శివారు ప్రాంతంలోని గ్రామాల్లో తాగునీటి చెరువులు నింపని వైనం

**ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం :** మచిలీపట్నం మండలంలోని కోన గ్రామం కాలువ శివారున ఉంటుంది. తుమ్మలచెరువు, కోన గ్రామాల్లో 1500 ఎకరాల్లో వరిసాగు జరుగుతుంది. 9/7 నెంబరు కాలువకు ఇంతవరకు చుక్కనీరు చేరలేదు. దీంతో ఈ రెండు గ్రామాలకు చెందిన రైతులు ఇప్పటివరకు నారుమడులు కూడా పోయలేదు. కాలువ ద్వారా ఎప్పటికి సాగునీరు వస్తుంది? ఎప్పటికి నారుమడులు పోసుకోవాలి? అనే డైలమాలో కోన, తుమ్మలచెరువు గ్రామాలకు చెందిన రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. కోన గ్రామంలోని తాగునీటి చెరువుకు చుక్కనీరు చేరలేదు. ఇటీవల కురిసిన వర్షంతో చెరువులో కొంతమేర నీరు చేరింది. మంత్రి కొల్లు రవీంద్ర భార్య నీలిమ, టీడీపీ నాయకులు గొర్రెపాటి గోపీచంద్ తదితరులు కోన పంచాయతీ పరిధిలోని పాతేరు గ్రామంలో రొయ్యల చెరువులకు విద్యుత్‌సౌకర్యం కల్పనపై, ఇతరత్రా సమస్యలపై చర్చించేందుకు శనివారం సమావేశం నిర్వహించారు. కోన, తుమ్మలచెరువు, పల్లెతుమ్మలపాలెం, పోలాటితిప్ప గ్రామాల రైతులు ఈ సమావేశానికి వచ్చి సాగు, తాగునీటి ఇబ్బందులను వివరించారు. ఇంతవరకు చుక్కనీరు తమ గ్రామాలకు చేరలేదని, తాగునీటి చెరువులను సైతం నింపలేదని తెలిపారు.

### పరిస్థితి ఇదీ..

మోపిదేవి మండలం కే-కొత్తపాలెం వద్ద కేఈబీ కాలువ నుంచి 9వ నెంబరు ప్రధానకాలువ ప్రారంభమవుతుంది. 9వ నెంబరు ప్రధాన కాలువకు 10 బ్రాంచ్ కాలువలు ఉన్నాయి. 9వ నెంబరు ప్రధాన కాలువ చల్లపల్లి, మోపిదేవి, ఘంటసాల, మండలాలతోపాటు మచిలీపట్నం మండలంలోని భోగిరెడ్డిపల్లి, చిన్నాపురం, పెదయాదర, చినయాదర, ఎస్-గొల్లపాలెం, వాడపాలెం, తుమ్మలచెరువు, తుమ్మలపాలెం, కోన, పల్లెతుమ్మలపాలెం, పోలాటితిప్ప, పాతేరు తదితర గ్రామాలకు సాగు,తాగునీటిని విడుదల చేయాల్సి ఉంది. పెదయాదర గ్రామం శివారు ప్రాంతంలో 9/7వ నెంబరు కాలువ ప్రారంభమవుతుంది. మచిలీపట్నం మండలంలోని యాదర, తుమ్మలచెరువు గ్రామాల మీదుగా కోన, పల్లెతుమ్మలపాలెం గ్రామాలకు సాగు, తాగునీటిని అందించాల్సి ఉంది. కాలువలకు నీటిని విడుదల చేసి నెలరోజులకుపైనే అయినా ఇంతరకు సాగునీరు ఈ గ్రామాలకు చేరనేలేదు. కోన, తుమ్మలచెరువు గ్రామాలకు సాగునీరు అందకపోవడంతో రైతులు నారుమడులు పోయలేదు. వర్షాధారంగా పోసిన నారుమడులు, వెదజల్లే పద్ధతిన నాట్లు వేసిన పొలాలు ఎండిపోతున్నాయి. బయటి ప్రాంతాల నుంచి వరినారు కొనుగోలు చేసి నాట్లు వేద్దామనే ఉద్దేశంతో వర్షపునీటి ఆధారంగా చేసుకుని పొలాలను రైతులు దమ్ముచేసి సిద్ధం చేసుకున్నారు. సాగునీరు అందుబాటులో లేకపోవడంతో దమ్ముచేసిన పొలాలు ఎండిపోతున్నాయి. దమ్ముచేసిన తరువాత ఎండిపోయిన భూమిని తరువాత మళ్లీ సిద్ధం చేయాలంటే ఎకరానికి రోటోవేటర్‌కు రూ.1200, వీల్స్ ద్వారా ఆఖరి దమ్ముకు వెయ్యి రూపాయల చొప్పున ఖర్చు చేయాల్సి ఉందని రైతులు చెబుతున్నారు.

### ఐఏబీ సమావేశంలో చెప్పినా పట్టించుకోలేదు

ఇటీవల కలెక్టరేట్‌లో జిల్లా సాగునీటి సలహామండలి సమావేశం (ఐఏబీ) జరిగింది. ఈ సమావేశానికి కోన, పల్లెతుమ్మపాలెం గ్రామస్థులు వచ్చారు. తమ గ్రామంలోని రెండు తాగునీటి చెరువులను నింప లేదని, సాగునీరు విడుదల చేయలేదని మంత్రి కొల్లు రవీంద్ర, కలెక్టర్ బాలాజీ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో స్పందించిన మంత్రి, కలెక్టర్ కోన, పల్లెతుమ్మలపాలెంతోపాటు శివారు ప్రాంతంలోని అన్ని గ్రామాలకు తాగు, సాగునీటిని త్వరితగతిన విడుదల చేయాలని నీటిపారుదలశాఖ అధికారులకు ఆదేశించారు. అయినా అధికారుల స్పందించకపోవడం గమనించదగ్గ అంశం.

### చేపల చెరువులు కళకళ.. పంట భూములు వెలవెల

9వ నెంబరు ప్రధాన కాలువకు అనుబంధంగా ఉన్న 9/5వ నెంబరు కాలువకు సాగునీటిని విడుదల చేసినా పాతేరు, పోలాటితిప్ప గ్రామాల వరకు సాగునీటిని విడుదల చేయలేదు. ఈ కాలువకు మరమ్మతులు చేస్తున్నట్లుగా చెప్పి అనంతరం పనులను అధికారులు నిలిపివేశారు. దీంతో పాతేరు గ్రామానికి 9/5వ నెంబరు కాలువకు సాగునీరు ఇంతవరకు చేరలేదు. నెలితిప్ప గ్రామం వరకు 9/5వ నెంబరు కాలువకు పూర్తి స్థాయిలో నీటిని విడుదలచేసి చేపల చెరువులకు సాగునీటిని మళ్లించారని రైతులు ఆరోపిస్తున్నారు. 9/5, 9/7 సాగునీటి కాలువలకు నీటిని విడుదల చేయాలని రైతులు కోరుతున్నా చల్లపల్లి సర్కిల్ విభాగం ఏఈ తగిన విధంగా స్పందించడం లేదని బందరు మండల రైతులు వాపోతున్నారు. నీటిపారుదలశాఖ ఉన్నతస్థాయి అధికారులు ఈ ప్రాంతాలను పరిశీలిస్తే వాస్తవాలు తెలుస్తాయని రైతులు అంటున్నారు.

### వారాబందీ పద్ధతిని అమలు చేస్తున్నాం

9వ నెంబరు ప్రధానకాలువకు అనుబంధంగా ఉన్న బ్రాంచ్ కాలువలకు వారాబందీ పద్ధతిలో సాగునీటిని విడుదల చేస్తున్నాం. సోమవారం 9/7వ నెంబరు కాలువకు నీటిని విడుదల చేస్తాం. ఇక నుంచి శివారు ప్రాంతాలకు సాగునీటిని పూర్తిస్థాయిలో విడుదల చేసి ఇబ్బందులు లేకుండా చూస్తాం.

**- జనార్ధన్, ఏఈ, చల్లపల్లి నీటిపారుదల విభాగం**

---

## దుర్గమ్మకు భద్రతేదీ?

- సోషల్ మీడియాలో అంతరాలయ దృశ్యాలు
- నిఘా లోపమే అంటున్న భక్తులు
- ఆలయంలోకి సెల్‌ఫోన్ల నిషేధంపై చర్యలేవీ

6లో..

## విజయవాడ-ఖమ్మం గ్రీన్‌ఫీల్డ్‌లో కదలిక

- జక్కంపూడి-రెమిడిచర్ల వరకు 30 కిలోమీటర్లు 280 ఎకరాల పైబడి భూ సేకరణ అవసరం

6లో..

---

# సైబర్‌పై సమరం

- నగరంలో సైబర్ వాక్‌థాన్
- బెంజ్‌సర్కిల్‌లో మానవహారం

**విజయవాడ, ఆగస్టు 10(ఆంధ్రజ్యోతి) :** ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్, జాబ్‌ఫ్రాడ్, గూగుల్‌మ్యాప్‌లో రేటింగ్, డిజిటల్ అరెస్టు... ఇవన్నీ సైబర్ నేరాలు. వాటిల్లో ఇరుక్కుని వేలాది మంది కోట్లాది రూపాయలను పోగొట్టుకుంటున్నారు. తాము డబ్బులు పోగొట్టుకున్నామని రోజుకు ఐదారుగురు బాధితులు సైబర్ క్రైం పోలీసులను ఆశ్రయిస్తున్నారు. ఒకప్పుడు ఓటీపీ (వన్‌టైం పాస్‌వర్డ్) నేరాలు జోరుగా జరిగేవి. వాటిపై విస్తృతంగా అవగాహన కల్పించడంతో ఈ నేరాల్లో బాధితులు ఇరుక్కోవడం తగ్గింది. ఇతర నేరాల్లో బాధితుల సంఖ్య పెరగడంతో ప్రజల్లో అవగాహన కల్పించడానికి పోలీసులు శ్రీకారం చుట్టారు. విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుంచి బెంజ్‌సర్కిల్ వరకు శనివారం సైబర్ వాక్‌థాన్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని హోంమంత్రి అనిత ప్రారంభించారు. విస్తృతంగా జరుగుతున్న 16 నేరాలపై ప్రజలకు వివరించడానికి పోలీసులు ప్రత్యేకంగా ఒక సిమ్యూలేటెడ్ యాప్‌ను రూపొందించారు. దాన్ని ఆమె ప్రారంభించారు. ఈ అవగాహన కోసం ఎంపిక చేసిన సైబర్ కమాండోలకు ప్రత్యేక టీ షర్ట్‌లను అందజేశారు. విద్యార్థులు, యువకులు ఈ ర్యాలీలో పాల్గొని బెంజ్‌సర్కిల్ వద్ద మానవహారం నిర్వహించారు. తామంతా సైబర్ పౌరులుగా తయారైన ప్రజలకు అవగాహన కల్పిస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో డీసీపీలు టి.హరికృష్ణ, గౌతమీశాలి, కె.చక్రవర్తి, ఉదయరాణి, వీఎంసీ కమిషనర్ ధ్యాన్‌చంద్ర, సైబర్ క్రైం ఏసీపీ తేజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



సైబర్ వాక్‌థాన్‌లో పాల్గొన్న మంత్రి అనిత, సీపీ, ఎమ్మెల్యేలు, కలెక్టర్

---



ప్రకాశం బ్యారేజీ నుంచి దిగువకు ప్రవహిస్తున్న కృష్ణమ్మ

# పులిచింతలకు పెరిగి తగ్గిన ఇన్‌ఫ్లో

- ప్రకాశం బ్యారేజీకి పెరుగుతున్న అవుట్‌ఫ్లో
- పులిగడ్డ అక్విడెక్ట్ వద్ద నిలకడగా వరద

**విజయవాడ, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి) :** నాగార్జునసాగర్ నుంచి వస్తున్న ఇన్‌ఫ్లో హెచ్చుతగ్గుల మధ్య కొనసాగుతోంది. అదే సమయంలో పులిచింతలకు దిగువన ఉన్న ప్రకాశం బ్యారేజీ నుంచి అవుట్‌ఫ్లో క్రమంగా పెరుగుతోంది. పులిచింతల ప్రాజెక్టుకు వస్తున్న నీటిని మొత్తం దిగువకు విడుదల చేస్తున్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుంచి 3 లక్షల 25 వేల 921 క్యూసెక్కుల నీరు వస్తుండగా, ఆ మొత్తాన్ని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు 15 గేట్లను 2.5 మీటర్ల మేరకు ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. శనివారం ఉదయం ఆరు గంటల నుంచి పెరుగుతున్న ఇన్‌ఫ్లో రాత్రికి తగ్గుముఖం పట్టింది. ఉదయం ఆరు గంటలకు 3.16 లక్షల క్యూసెక్కులు నీరు వచ్చింది. సాయంత్రం ఆరు గంటలకు ఈ ఇన్‌ఫ్లో 3.29 లక్షల క్యూసెక్కులకు పెరిగింది. తర్వాత రాత్రి పది గంటకు ఇన్‌ఫ్లో 3.25లక్షలకు చేరుకుంది. ప్రకాశం బ్యారేజీకి 3 లక్షల 27 వేల 900 క్యూసెక్కుల నీరు వస్తోంది. బ్యారేజీకి ఉన్న 10 గేట్లు ఎనిమిది అడుగులు, 60 గేట్లు ఏడు అడుగుల మేరకు ఎత్తారు. 3 లక్షల 9 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. పులిచింతల నుంచి 3 లక్షల 17 వేల 835, పాలేరు 177, కీసర 9888 క్యూసెక్కుల నీరు వస్తోంది. దిగువకు విడుదల చేస్తున్న నీటి నుంచి కాల్వలకు 14,451 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. కేఈబీకి 1601, బందరు 1300, ఏలూరు 1404, రైవస్ 4619, కేఈ మెయిన్ 8924, కేడబ్ల్యూ 5527 క్యూసెక్కుల నీటిని ఇస్తున్నారు. ప్రకాశం బ్యారేజీ నుంచి ఉదయం ఆరు గంటలకు అవుట్‌ఫ్లో 2,46,950 క్యూసెక్కులుగా ఉంది. మధ్యాహ్నం ఒంటి నుంచి ఈ అవుట్‌ఫ్లో పెరిగింది. 2,51,750 క్యూసెక్కుల నీటిని బ్యారేజీ నుంచి విడుదల చేశారు. ఆ తర్వాత క్రమంగా అవుట్‌ఫ్లో పెరిగింది. రాత్రి తొమ్మిది గంటలకు అవుట్‌ఫ్లో 2,94,550 క్యూసెక్కులకు చేరుకుంది. నాగార్జున సాగర్ నుంచి పులిచింతలకు వస్తున్న ఇన్‌ఫ్లో తగ్గుముఖం పట్టిన ప్రకాశం బ్యారేజీకి వచ్చే ఇన్‌ఫ్లో తగ్గవచ్చని అధికారులు చెబుతున్నారు.

### ఊపిరిపీల్చుకున్న ప్రజలు

**అవనిగడ్డ రూరల్ :** ప్రకాశం బ్యారేజీ నుంచి దిగువకు విడుదలవుతున్న నీటితో పులిగడ్డ అక్విడెక్ట్ వద్ద లక్షా 50 వేల క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగుతోంది. రెండు రోజులుగా ఏ క్షణాన ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన చెందిన లంక గ్రామాల ప్రజలు వరద ఉధృతి తగ్గటంతో ఊపిరి పీల్చుకున్నారు. మరో రెండు రోజులపాటు ఇదే వరద నీటి ప్రవాహం కొనసాగే అవకాశం ఉందని ఇరిగేషన్ అధికారులు వెల్లడించారు.

---

ఆంధ్రజ్యోతి

## వాక్ ఇన్ ఇంటర్వ్యూ

**ఆంధ్రజ్యోతి దినపత్రిక**
**విజయవాడ జిల్లా డెస్క్‌లో పనిచేయడానికి**
**అనుభవం కలిగిన జర్నలిస్టులు కావాలి**

- డిగ్రీ పాసై ఉండాలి. వయస్సు 50 సంవత్సరాల లోపు ఉండాలి.
- తెలుగు భాషపై, వర్తమాన వ్యవహారాలపై మంచి పట్టు ఉండాలి.
- ఇంగ్లీషు అర్థం చేసుకోగలిగి ఉండాలి.
- ఏదైనా ప్రముఖ పత్రిక జిల్లా డెస్క్‌లో కనీసం ఏడేళ్లు పనిచేసిన అనుభవం ఉండాలి.
- క్వార్క్ ఎక్స్‌ప్రెస్‌లో పేజీ లేఅవుట్ చేయగలిగి ఉండడం అదనపు అర్హత.
- అనుభవం, అర్హతల ప్రాతిపదికన వేతనం ఉంటుంది.

మీ ఫొటో, పూర్తి బయోడేటా, గతానుభవం తాలూకు వివరాలతో హాజరు కండి

| వాక్ ఇన్ ఇంటర్వ్యూ తేదీ | సమయం |
| --- | --- |
| 12-08-2024 | ఉదయం 11-00 గంటలకు |

వివరాలకు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్
99854 11602

చిరునామా:
సర్వే నెం. 70/1&2, వెదురుపావులూరు, ముస్తాబాద,
గన్నవరం మండలం, కృష్ణాజిల్లా - 521107

# దుర్గమ్మకు భద్రత..?



- సోషల్ మీడియాలో అంతరాలయ దృశ్యాలు
- నిఘా లోపమే అంటున్న భక్తులు
- ఆలయంలోకి సెల్‌ఫోన్ల నిషేధంపై చర్యలేవీ

**వన్‌టౌన్, ఆగస్టు 10 :** దుర్గామల్లేశ్వర దేవస్థానంలో భద్రత కొరవడిందనడానికి సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న దృశ్యాలే నిదర్శనం. దుర్గగుడిలో ఓ భక్తుడు అంతరాలయ చిత్రాలను సెల్ ఫోన్ ద్వారా చిత్రీకరించిన వీడియో దృశ్యాలు హల్ చల్ చేస్తున్నాయి. శుక్రవారం వీడియో తీసినట్టుగా తెలుస్తోంది. అంతరాలయంలోని అమ్మవారి మూల విరాట్‌తో పాటు ఆలయ ప్రాంగణ దృశ్యాలను చిత్రీకరించి సోషల్ మీడియాలో విడుదల చేస్తూ శుక్రవారం అమ్మవారి వైభోగాన్ని చూడండి.. అంటూ క్యాప్షన్ పెట్టారు. బహిరంగంగా అంతరాలయంలో అమ్మవారిని వీడియో తీస్తుంటే అక్కడ ఉన్న అధికారులు, సెక్యూరిటీ ఏం చేస్తోందన్న విమర్శలు తలెత్తుతున్నాయి. అధికారులు, సెక్యూరిటీ అందరూ ఉన్నా కూడా ఆలయంలో జరుగుతున్నదానిపై దృష్టి పెట్టడం లేదనేది ఈ సంఘటన స్పష్టం చేస్తోంది. నిబంధనల ప్రకారం అమ్మవారి అంతరాలయ దృశ్యాలు చిత్రీకరించకూడదు. ఆగమ శాస్త్రం ప్రకారం ఆలయాలకు కొన్ని నిబంధనలు ఉంటాయి. ఈ క్రమంలో అమ్మవారి ఆలయంలో ఎవరూ చిత్రీకరించకూడదు. పైగా ఆలయంలోకి సెల్ ఫోన్‌లు నిషేధం ఉన్నప్పటికీ చాలామంది సెల్ ఫోన్లతో వస్తున్నారు. తనిఖీల్లో డొల్లతనం కారణంగానే అమ్మవారి అంతరాలయ దృశ్యాలు సోషల్ మీడియాలో విస్తరించిందని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంతరాలయం వద్ద విధులు నిర్వహించే సూపరింటెండెంట్‌లు, ఏఈవోలు, ప్రైవేటు సెక్యూరిటీ, ఆలయ సిబ్బంది, అర్చకులు అంతా చిన్న ప్రాంతంలోనే కిక్కిరిసి ఉంటారు. అలాంటప్పుడు ఒక వ్యక్తి సెల్‌ఫోన్‌తో చిత్రీకరిస్తుంటే ఎందుకు పట్టుకోలేకపోయారన్నది ప్రశ్నగా ఉంది. గతంలో కూడా ఓ మహిళ అంతరాలయ దృశ్యాలను చిత్రీకరించి, ఫేస్‌బుక్‌లో పెట్టింది. తరువాత ఆమెను గుర్తించారు కానీ, చర్యలు తీసుకోకపోవటంతో ఇలాంటివి పునరావృతమవుతున్నాయి. దుర్గగుడిలో భద్రతా చర్యలపై భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్న దుర్గగుడి అంతరాలయ దృశ్యాలు



తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి అలిశెట్టి లక్ష్మీనారాయణకు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న ఆలయ అధికారులు



ఏపీ హైకోర్టు న్యాయమూర్తి హరనాథ్ దంపతులకు..

## దుర్గమ్మ సేవలో హైకోర్టు న్యాయమూర్తులు

వన్‌టౌన్, ఆగస్టు 10 : ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మను శనివారం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ హరినాథ్ దంపతులు, తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అలిశెట్టి లక్ష్మీనారాయణ, దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వారికి ఆలయ మర్యాదలు అందజేశారు. అమ్మవారి దర్శనం అనంతరం ఏఈవో రమేష్ బాబు వారికి ప్రసాదం, చిత్రపటం, శేషవస్త్రం, వేద పండితులు ఆశీస్సులు అందజేశారు.

### వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణేశ్వరస్వామి కల్యాణం



దుర్గామల్లేశ్వర దేవస్థానంలో శ్రావణ శుద్ధ షష్ఠి సందర్భంగా వల్లీ దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. శనివారం వల్లీ, దేవసేన అర్చనామూర్తులకు తొలుత అభిషేకాదులు నిర్వహించి, కళ్యాణ ఘట్టాన్ని ప్రారంభించారు. వేద మంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ సంప్రదాయ సిద్ధంగా కళ్యాణాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు. దేవదాయ కమిషనర్ సత్యనారాయణ, ఈవో రామారావు తదితరులు కళ్యాణోత్సవంలో పాల్గొని తలంబ్రాలు సమర్పించారు. నాగపుట్ట వద్ద పాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు.

### దుర్గమ్మకు 52 గ్రాముల బంగారు నత్తువ కానుక..



హైదరాబాద్‌కు చెందిన ఎన్.దయానంద్ దంపతులు అమ్మవారికి అలంకరణ నిమిత్తం 52 గ్రాముల రాళ్లు పొదిగిన బంగారు నత్తువ (ముక్కుపుడక)ను కానుకగా సమర్పించారు. దేవదాయ కమిషనర్, ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.సత్యనారాయణ, ఈవో కేఎస్ రామారావులను కలిసి నత్తువను అందజేశారు.

### 25 గ్రాముల బంగారం హారం..



దుర్గమ్మకు అలంకరణ నిమిత్తం కృష్ణా జిల్లా చల్లపల్లి చింతలమడకి చెందిన ఎస్. వెంకట సుబ్బారావు కుటుంబసభ్యులు 25 గ్రాముల బంగారు హారాన్ని ఈవో కేఎస్ రామారావులను కలిసి అమ్మవారికి కానుకగా అందజేశారు.

పోరంకి ఎన్టీఆర్ వీధికి చెందిన లావు నాగవరప్రసాద్ అన్నవితరణ నిమిత్తం రూ.1,01,116లను పద్మజ, వెంకట రుద్రాన్ష్ పేరిట విరాళం అందజేశారు.

### ధర్మపథం వేదికపై..

ధర్మపథం వేదికపై శనివారం సాయంత్రం శలక రఘునాథ శర్మ ఆధ్యాత్మిక ప్రవచనం చేశారు. అమ్మవారి విశేషాలు, భక్తికి సంబంధించిన పలు అంశాలను భక్తులకు వివరించారు. ఆలయ అర్చకులు, అధికారులు ఆయనను సత్కరించారు.



చదరంగం ఆడుతున్న బాల క్రీడాకారులు



## ఎత్తుకు పైఎత్తు..

- ఆలోచింపచేసిన చిన్నారుల చదరంగం పోటీలు

**మచిలీపట్నం టౌన్, ఆగస్టు 10 :** కృష్ణాజిల్లా చెస్ అసోసియేషన్, సన్‌స్టార్ స్కూల్ ఆధ్వర్యంలో అండర్ 13 జిల్లా స్థాయి బాల బాలికల చదరంగం పోటీలు శనివారం క్రీడాకారులను ఆలోచింప చేశాయి. అండర్ 13 బాలబాలికలు పోటీలో పాల్గొన్నారు. ఎత్తుకు పై ఎత్తు వేస్తూ క్రీడాకారులు పోటీ పడ్డారు. సీనియర్లను తలపించేలా క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించారు. బాలుర విభాగంలో 84, బాలిక విభాగంలో 40 మంది పాల్గొన్నారు. బాలుర విభాగంలో 6, బాలికల విభాగంలో 5 రౌండ్లలో పోటీలు నిర్వహించారు. విజయవాడ, గుడివాడ, అవనిగడ్డ, పెడన ప్రాంతాల నుంచి క్రీడాకారులు ఉదయం 9 గంటలకే పాఠశాలకు చేరుకున్నారు. బాలుర విభాగంలో లలిత కౌశిక్ ప్రథమ, ఎం.కార్తీకేయ ద్వితీయ స్థానంలో నిలిచారు. బాలికల విభాగంలో ఆట్లా అక్షయ ప్రథమ, ఎన్.నాగసుబశ్రీ ద్వితీయ స్థానం దక్కించుకున్నారు. విజేతలను శ్రీకాకుళంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్టు కృష్ణాజిల్లా చెస్ అసోసియేషన్ సెక్రటరీ ఫణి తెలిపారు. కృష్ణాజిల్లా మచిలీపట్నం డివిజన్ అప్సా అధ్యక్షుడు జాన్, స్టార్ అకాడమీ మెంటర్ శ్రీరాం, డైరెక్టర్ అయ్యప్పస్వామి, ప్రిన్సిపాల్ ఎం.ఎల్. ఆదిత్యలు బహుమతులు అందజేశారు. ఆదివారం అండర్ 9 క్రీడాకారులకు జిల్లాస్థాయి పోటీలు నిర్వహిస్తారని తెలిపారు.

# రైల్వే ప్రాజెక్టులకు క్లియరెన్స్

- రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ వీడియో కాన్ఫరెన్స్‌లో డీఆర్ఎం వెల్లడి

**రైల్వేస్టేషన్, ఆగస్టు 10 :** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు సంబంధించిన రైల్వే ప్రాజెక్టు క్లియరెన్స్‌లపై కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ శనివారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివరించారు. అనేక కొత్త ప్రాజెక్టుల గురించి ఆయన ప్రస్తావించారు. రైల్వే మంత్రిత్వ శాఖ పరిధిలోని 8 ప్రాజెక్టులకు ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ ఆమోదం తెలిపిందన్నారు. ఇందుకు మొత్తం అంచనా వ్యయం రూ.24,557 కోట్లు అని తెలిపారు. 2030 - 2031 ఆర్థిక సంవత్సరానికి ఈ ప్రాజెక్టులు పూర్తవుతాయన్నారు. ఈ సందర్భంగా పాండురంగాపురం-భద్రాచలం-మల్కన్‌గిరి కొత్త రైల్వే ప్రాజెక్టును గిరిజన ప్రాంతాల ద్వారా తీసుకున్నామని, కొత్త రైలు మార్గాన్ని ఏర్పాటు చేస్తామని కేంద్ర మంత్రి తెలిపారు. అసన్‌సోల్-వరంగల్ మధ్య రైలు మార్గం, జునాఘర్ -నవరంగపూర్-జీపూర్, మల్కన్‌గిరి-భద్రాచలం-పాండురంగాపురాల మధ్య కనెక్టివిటీ ఉంటుందన్నారు. రూ.7,383 కోట్లతో 290 కిలోమీటర్ల రూట్‌లో రైలు మార్గాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. అనంతరం డీఆర్ఎం నరేంద్ర ఎ.పాటిల్ మాట్లాడుతూ, ట్రాఫిక్ ఎక్కువగా ఉండే విజయవాడ-హౌరా తీర రేఖకు ప్రత్యామ్నాయ, సమాంతర మార్గంగా కొత్త ప్రతిపాదిత మార్గాలు పనిచేస్తాయని తెలిపారు. పాండురంగాపురం, మల్కన్‌గిరి, భద్రాచలం మీదుగా జునాఘర్ 85.5 కిలోమీటర్ల దూరం రాష్ట్రంలోని తూర్పు గోదావరి జిల్లాలోనే ఉందన్నారు. ఒడిసా రాజధాని ఇంటెన్సివ్ ఇండస్ట్రీ క్లస్టర్లను ఈ రైలు మార్గం కలుపుతుందని తెలిపారు. సరుకు రవాణాను సులభతరం చేసేందుకు ఏదైనా ప్రకృతి వైపరీత్యాలు, విపత్తులు సంభవించినప్పుడు ప్రత్యామ్నాయ మార్గంగా ఉపయోగపడే ప్రధాన ప్రాజెక్టులకు క్లియరెన్స్ ఇచ్చినందుకు, కేంద్ర ప్రభుత్వానికి, రైల్వే శాఖకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం విజయవాడ - హౌరా సెక్షన్ల కెపాసిటి 130 శాతానికి చేరిందని, అనేక కొత్త రైళ్ల నిర్వహణకు మార్గమవుతుందన్నారు.



రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ వీడియో కాన్ఫరెన్స్‌లో విజయవాడ డివిజన్ నుంచి పాల్గొన్న డీఆర్ఎం నరేంద్ర పాటిల్

# రిజర్వేషన్లపై ఆందోళనలు చేపట్టండి

- మాలల జేఏసీ పిలుపు

**గవర్నర్‌పేట, ఆగస్టు 10 :** ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరించుకోవచ్చని సుప్రీంకోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పును నిరసిస్తూ రాష్ట్రంలోని అన్ని మాలల సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని మాలల జేఏసీ నిర్ణయించింది. శనివారం ఎంజీ రోడ్డులోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం (ఎంబీవీకె)లో జరిగిన మాలల జేఏసీ నేతల సమావేశంలో ఈ మేరకు తీర్మానాన్ని ఆమోదించారు. సమావేశానికి రాష్ట్రం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో జేఏసీ సభ్యులు, మాల సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. రిజర్వేషన్లను సమూలంగా రద్దు చేసే కుట్రలో భాగంగానే ఈ తీర్పు వచ్చిందని, ఈ తీర్పు వెనుక ఎస్సీ, ఎస్టీల పట్ల వివక్ష మరోమారు నిరూపితమైందని సమావేశంలో వక్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఎస్సీ కులాల మధ్య ఐక్యత దెబ్బతీయడానికి, వారి హక్కులు కాలరాయడానికి, వారి అభివృద్ధిని అడ్డుకునేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. రిజర్వేషన్లు పట్ల మనువాద వ్యవస్థకు ఉన్న వివక్షను ఈ తీర్పు ద్వారా బయటకు వచ్చిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు సరైన అధ్యయనం చేయకుండా జిల్లాల వారీగా వర్గీకరణ చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. తీర్పుకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో రివ్యూ పిటీషన్ దాఖలు చేయడం జరుగుతుందని వక్తలు పేర్కొన్నారు. నిరసన కార్యక్రమాలు, ధర్నాల ద్వారా తీర్పుకు వ్యతిరేకంగా ప్రజా మద్దతు కూడగడతామని, రిజర్వేషన్లు వర్గీకరణ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని ప్రచారం చేస్తామని పేర్కొన్నారు. జేఏసీ పిలుపునకు అనుగుణంగా రాష్ట్ర వ్యాప్తంగా మాలలు ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని సమావేశం తీర్మానించింది. ఎమ్మెల్యే శ్రావణకుమార్, మాజీ ఎంపీ హర్షకుమార్, మాలల సంఘాల నేతలు మదిరి రాంబాబు, మల్లెల వెంకటరావు, పంతగాని రమేష్, దిలీప్, రాజా, జయకుమార్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రావణకుమార్

## బీచ్ కబడ్డీ క్వార్టర్స్‌లో హర్యానాపై ఏపీ ఓటమి


**విజయవాడ స్పోర్ట్స్:** బీహార్ రాష్ట్రం బోధ గయలో జరుగుతున్న సీనియర్ నేషనల్ బీచ్ కబడ్డీలో రాష్ట్ర పురుషుల జట్టు క్వార్టర్స్ ఫైనల్స్‌లో హర్యానా చేతిలో శనివారం పరాజయం పాలైంది. శుక్రవారం వరుసగా తమిళనాడు, ఢిల్లీపై ఘన విజయం సాధించి క్వార్టర్స్‌లోకి అడుగుపెట్టిన ఏపీ జట్టు సెమీస్‌కు చేరుతుందని ఆశించినప్పటికీ పోరాడి 10 పాయింట్ల తేడాతో హర్యానా చేతిలో ఓడి ఇంటి దారి పట్టింది.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రసన్న కుమార్

## విద్యారంగంపై శ్వేతపత్రం విడుదల చేయాలి : ఎస్ఎఫ్ఐ

**మైలవరం, ఆగస్టు 10 :** విద్య రంగ సమస్యల పరిష్కారానికి నూతన ప్రభుత్వం కృషి చేయాలని, విద్యా రంగంపై శ్వేతపత్రం విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కె.ప్రసన్న కుమార్ డిమాండ్ చేశారు. మైలవరంలోని పెన్షనర్స్ భవనంలో శనివారం రెండో రోజు నిర్వహించిన ప్లీనరీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలన్నారు. జీవో నంబరు 77ను వెంటనే రద్దు చేసి పీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి సీహెచ్ వెంకటేశ్వరరావు, సీహెచ్ సుధాకర్, మహేష్, చరణ్, శశి, ఉహ నబి, భావన తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు దేవేంద్రరావు

## కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

**మచిలీపట్నం టౌన్, ఆగస్టు 10 :** సమగ్ర శిక్షలో ఏళ్ల తరబడి పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేయాలని సమగ్ర శిక్ష పార్ట్‌టైం ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు సీహెచ్ దేవేంద్రరావు డిమాండ్ చేశారు. శనివారం యూటీఎఫ్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు జి.వనజ అధ్యక్షతన జరిగిన సమావేశంలో దేవేంద్రరావు మాట్లాడారు. కాంట్రాక్టు విధానంలో పనిచేస్తున్న క్రాఫ్ట్, ఆర్ట్, పీఈటీ టీచర్లను 2009లో జీవో 84 ప్రకారం రెగ్యులర్ చేయాలన్నారు. రిటైర్మెంట్ వయసు 62కు పెంచాలని, గ్రాట్యూటీ చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు ఎ.శేషుబాబు, కోశాధికారి వెంకటేశ్వరరావు తదితరులు మాట్లాడారు.

# వానొచ్చె.. వరదొచ్చె

## చెరువుల్లా రోడ్లు.. పడవలు, ట్రాక్టర్లపైనే ప్రయాణం

- వంతెనల నిర్మాణానికి నేతల హామీలు బుట్టదాఖలు
- కార్యరూపం దాల్చని పనులు
- చెవిటికల్లు వాసులకు తప్పని కష్టాలు



వాగు పొంగటంతో ట్రాక్టర్‌పై వస్తున్న గ్రామస్తులు

చెవిటికల్లు వాగులపై వంతెనలు నిర్మించాలన్న ప్రతిపాదనలు ఏళ్లు గడుస్తున్నప్పటికీ కాగితాలకే పరిమితమవుతున్నాయి తప్పితే కార్యరూపం దాల్చటం లేదు. వర్షాకాలంలో వాగులు పొంగి గ్రామస్తులు బయటకు వచ్చేందుకు వీలులేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వంతెనలు నిర్మిస్తున్నామంటూ ఎన్నికలకు ముందు వైసీపీ నేతలు చేసిన హడావుడి అంతా ఇంతా కాదు. నేతల డిమాండ్ మేరకు ముడుపులు చెల్లించలేక కాంట్రాక్టరు పరారు కావటంతో పరిస్థితి మళ్లీ మొదటికొచ్చింది.

**కంచికచర్ల :** కంచికచర్ల మండలంలో కృష్ణా నది తీర గ్రామాల్లో చెవిటికల్లు ఒకటి. ఇక్కడ నది మూడు కిలోమీటర్లకు పైగా వెడల్పు ఉంటుంది. ఇంతకు ముందు ఈ గ్రామం మీదుగానే గుంటూరు జిల్లా పాత అమరావతికి రాకపోకలు సాగేవి. చెవిటికల్లు నుంచి కంచికచర్ల వెళ్లే ప్రధానమైన తొమ్మిది కిలోమీటర్ల ఆర్అండ్‌బీ రోడ్డులో గ్రామం మొదట్లో రెండు వాగులు ఉన్నాయి. ఈ రెండు చోట్ల ఐదారు అడుగుల లోతులో లోలెవల్ కాజ్‌వేలు ఉన్నాయి. వర్షాకాలంలో కిలోమీటర్ల దూరం ఎగువ పంట భూముల నుంచి వచ్చే నీరు ఈ వాగుల ద్వారా నదిలో కలుస్తుంది. వరదలు వచ్చినపుడు కృష్ణా నది ఈ వాగులకు ఎగదాపు అవుతుంది. వరదలపుడు, భారీ వర్షాలు పడినపుడు రెండు వాగుల్లో పది అడుగుల పైగా వరద నీరు చేరుతోంది. కిలోమీటరు దూరం రోడ్డు ముంపునకు గురవుతున్నది. వాగులు పోటెత్తినపుడు గ్రామస్తులు బయటకు రావటానికి వీలుపడటం లేదు. గ్రామం ద్వీపంలా మారుతుంది. మరో మార్గం లేక పడవలను ఆశ్రయించాల్సి వస్తున్నది. గతంలో వాగుల వద్ద జరిగిన ప్రమాదంలో 13 సంవత్సరాల బాలిక మృతి చెందింది. వాగుల వద్ద ఎత్తైన వంతెనలు నిర్మించాల్సిందిగా గ్రామస్తులు ఎప్పటి నుంచో కోరుతున్నారు. పాలకులకు, అధికారులకు ఇచ్చిన వినతిపత్రాలు బుట్టదాఖలా అయ్యాయి తప్పితే ఇప్పటి వరకు అతీగతీ లేదు. ప్రతిపాదనలు కార్యరూపం దాల్చలేదు. ఎన్నికలకు ముందు ఒక వాగుపై వంతెన నిర్మాణానికి 1.80 కోట్లు మంజూరైనట్టుగా వైసీపీ నేతలు చెప్పారు. అప్పటి ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు శంకుస్థాపన కూడా చేశారు. కాంట్రాక్టరు ఇనుము, ఇతర మేటీరియల్ కూడా సిద్ధం చేశాడు. వాహనాల రాకపోకలకు ఆటంకం లేకుండ డైవర్షన్ రోడ్డు వేశారు. ఇంతలో ఏమైందో.. కాంట్రాక్టరు మేటీరియల్ తీసుకుని వెళ్లిపోయాడు. నేతలు అడిగిన మేరకు ముడుపులు చెల్లించలేక పరారయ్యాడని తెలుగుదేశం నాయకులు ఆరోపిస్తున్నారు. తమ పరిస్థితిని అర్థం చేసుకుని నిధులు మంజూరు చేసి, వంతెనలు నిర్మించాల్సిందిగా గ్రామస్తులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.





## విజయవాడ-ఖమ్మం గ్రీన్‌ఫీల్డ్‌లో కదలిక

- జక్కంపూడి-రెమిడిచర్ల వరకు 30 కిలోమీటర్లు
- 280 ఎకరాల పైబడి భూ సేకరణ అవసరం
- జేసీ నిధి మీనాను కలిసిన ఖమ్మం ఎన్‌హెచ్ పీడీ
- భూసేకరణ ప్రక్రియ వేగవంతానికి చర్యలు

**(ఆంధ్రజ్యోతి, విజయవాడ) :** నాగపూర్-విజయవాడ ఎకనమిక్ కారిడార్‌లో భాగంగా విజయవాడ-ఖమ్మం మధ్య నిర్మించనున్న నాలుగు వరసల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే భూ సేకరణ ప్రక్రియకు అడుగు ముందుకు పడింది. కూటమి ప్రభుత్వం కొలువుతీరిన నేపథ్యంలో ప్రాజెక్టుకు సంబంధించిన భూ సేకరణ సంబంధిత అంశాలపై జాయింట్ కలెక్టర్ నిధిమీనా సమీక్ష చేశారు. ఖమ్మం డివిజన్ నేషనల్ హైవేస్ ప్రాజెక్టు డైరెక్టర్ (పీడీ) ఎం.రామాంజనేయ రెడ్డి జేసీ నిధి మీనాను కలవటంతో ప్రాజెక్టుకు కదలిక వచ్చింది. నాగ్‌పూర్-విజయవాడ ఎకనమిక్ కారిడార్‌లో భాగంగా విజయవాడ-ఖమ్మం అనుసంధానానికి సంబంధించి జక్కంపూడి నుంచి రెమెడిచర్ల వరకు 30 కిలోమీటర్ల పొడవున భూమి సేకరించాల్సి ఉంది. మొత్తం ప్రాజెక్టుకు సంబంధించి 280 ఎకరాలకు పైగా భూములు సేకరించాల్సి ఉండగా.. ఇప్పటికే సేకరణకు సంబంధించి నోటిఫికేషన్ వెలువడింది. సుమారు 180 ఎకరాల సేకరణకు మార్గం సుగమమైనా ఇంకా కొంత భూమిపై ప్రక్రియ జరగాల్సి ఉంది. ప్రాజెక్టు పనులను మేఘా ఇంజనీరింగ్ సంస్థ దక్కించుకున్న సంగతి తెలిసిందే. నాగ్‌పూర్-విజయవాడ ఎకనమిక్ కారిడార్ పనుల్లో విజయవాడ-ఖమ్మం అనుసంధానమే చివరిది కావటం గమనార్హం. విజయవాడ నుంచి చూస్తే ఇదే మొదటిది. ఇప్పటికే ఈ ప్రాజెక్టుకు సంబంధించి టెండర్లు ఖరారు కావటంతో పాటు పలు ప్యాకేజీలలో పనులు జరుగుతున్నాయి. విజయవాడ-ఖమ్మం మధ్య కూడా పనులు ప్రారంభమైతే ఈ ప్రాజెక్టుకు పూర్తి రూపం వస్తుంది.





టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న నెట్టెం రఘురాం

## వైసీపీ నుంచి టీడీపీలోకి సర్పంచ్, వార్డు సభ్యులు

**కంచికచర్ల రూరల్, ఆగస్టు 10 :** కంచికచర్ల సర్పంచ్ వేల్పుల సునీత, ఆమె భర్త వేల్పుల శ్రీనివాసరావు, వార్డు సభ్యులు గొర్రెపాటి సతీష్, శేషం సుధ, షేక్ ఖరిమా, కావాటి ఉషారాణి - రాంబాబు, ఓర్సు నరసింహారావు, చెన్నంశెట్టి కుమారి ప్రసాద్‌లు వైసీపీని వీడి శనివారం టీడీపీ తీర్థం తీసుకున్నారు. వీరితో పాటు వైసీపీ నాయకులు లగడపాటి నాగేశ్వరరావు, పుల్లగూర బాబు, దాసరి రాము, జొరిగ కిషోర్, గ్రంధి వెంకటేశ్వరరావు, కావాటి రాంబాబు, వీర్నాల వెంకటేశ్వరరావు, కట్టా తిరుపతిరావు, బాణావత్ సురేష్ (వలంటీర్), బర్రె విష్ణు, చలవాది లక్ష్మణరావు, ఆవుల రాంబాబు, మంగిశెట్టి ప్రతాప్, మాగంటి నరేంద్రబాబు, చల్లా చిట్టిబాబు తదితరులు టీడీపీ తీర్థం తీసుకున్నారు. వారికి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు నెట్టెం రఘురాం, మండల టీడీపీ అధ్యక్షుడు కోగంటి బాబులు టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కంచికచర్లలో వైసీపీ దాదాపు ఖాళీ అయినట్లు కనిపిస్తుంది. ఈసందర్భంగా రఘురాం మాట్లాడుతూ ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పాలనకు ఆకర్షితులై పలువురు టీడీపీలోకి వస్తున్నట్లు చెప్పారు.

## సాగు నీటి సమస్య పరిష్కరించండి

- కొల్లు నీలిమకు పాతేరు రైతుల వినతి

**మచిలీపట్నం టౌన్, ఆగస్టు 10 :** పాతేరు పంచాయతీ ప్రజల సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి కొల్లు రవీంద్ర సతీమణి కొల్లు నీలిమ అన్నారు. శనివారం నీలిమ పాతేరు గ్రామంలో పర్యటించగా గ్రామ ప్రజలు సమస్యలను ఏకరువుపెట్టారు. ఐదేళ్ల నుంచి పాలకులు పట్టించుకోకపోవడం వల్ల కాలువ చివరి భూములకు సాగునీరందడం లేదని అన్నారు. కాలువలకు పూడిక తీయించలేదన్నారు. 138 ఎకరాల్లో ఉన్న రొయ్యల చెరువులకు విద్యుత్ సరఫరా లేదని, దీనివల్ల ఆక్వా రైతులు ఇబ్బందులకు గురవుతున్నట్టు తెలిపారు. ఎన్టీరామారావు ముఖ్యమంత్రిగా ఉన్న 1985లో 85 మంది రైతులకు ఆక్వా సాగుకు పట్టాలతో పాటు డీఆర్‌డీఏ కింద ఆయిల్ ఇంజన్లు పంపిణీ చేశారన్నారు. మళ్లీ నడకుదిటి నరసింహారావు మంత్రిగా ఉన్న సమయంలో మరో 53 మంది రైతులకు ఆయిల్ ఇంజన్లు ఇచ్చారన్నారు. డీజిల్ రేట్లు పెరిగి పోవడం వల్ల విద్యుత్ సరఫరా చేయమని చాలా కాలంగా కోరుతున్నామని నీలిమకు రైతులు వివరించారు. ఈ సందర్భంగా కొల్లు నీలిమ విద్యుత్ శాఖ, ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి వచ్చే ఏడాదికి సాగునీటి కాల్వలు తవ్విస్తామని, విద్యుత్ సరఫరా చేయిస్తామన్నారు. పొలాల్లో విద్యుత్ లైన్లు లాగడం వల్ల ఏవిధమైన ప్రమాదాలు జరగకుండా రైతులు, అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తీర ప్రాంతాల్లో విద్యుత్ లైన్లు లాగి చాలా కాలమైందని, అందువల్ల సరఫరాకు తీవ్రమైన అంతరాయం కలుగుతోందని రైతులు చెప్పారు. కార్యక్రమంలో గొర్రెపాటి గోపీచంద్, లంకే నారాయణ ప్రసాద్, పోలాటితిప్ప సర్పంచ్ మోకా రాజు, క్లస్టర్ ఇన్‌చార్జి పక్కపట్ల శ్రీనివాసరావు, ముక్కు రాజు, లంకే హరికృష్ణ, గంజాల శ్రీరాములు, కోమటి నారాయణరావు, పి రాంబాబు, మోకా నిర్మలరావు, లంకిశెట్టి నీరజ, ఒడుగు పద్మరాజు తదితరులు పాల్గొన్నారు.

## బ్రాయిలర్ ధరలు



| అమరావతి | (రూ.లలో) |
|---|---|
| బ్రాయిలర్ బర్డ్ | 92, 101, 112 |
| చికెన్ విత్ స్కిన్ | 178 |
| చికెన్ స్కిన్‌లెస్ | 188 |

**నెక్ కోడిగుడ్డు ధర**

విజయవాడ జోన్ రైతు ధర రూ. 4.50

## ఎన్‌ఎంయూ అసోసియేషన్ సభ్యుల ధర్నా



ధర్నాలో నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ సభ్యులు

**ఉయ్యూరు, ఆగస్టు 10 :** ఏపీఎస్ ఆర్టీసీ ఉయ్యూరు డిపో మేనేజ్‌మెంట్ ఏకపక్ష ధోరణికి నిరసనగా శనివారం నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు డిపార్ట్‌మెంట్ కార్మికులు గేటు వద్ద ధర్నా నిర్వహించారు. అసోసియేషన్ డిపో కార్యదర్శి మురళీకృష్ణ మాట్లాడుతూ, ఓడీలు, డ్యూటీల విషయంలో డిపో మేనేజ్‌మెంట్ ఏకపక్ష ధోరణి అవలంబిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆవుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటీకరణను వ్యతిరేకించాలి



మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బేతా శ్రీనివాసరావు, తోట సాంబశివరావు

**హనుమాన్‌జంక్షన్‌రూరల్, ఆగస్టు 10 :** క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశంలో కార్పొరేటీకరణను ప్రజలంతా వ్యతిరేకించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బేతా శ్రీనివాసరావు, రైతు సంఘ మండల అధ్యక్షుడు తోట సాంబశివరావు అన్నారు. హనుమాన్‌జంక్షన్ కూడలిలో శనివారం సీఐటీయూ, రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. వ్యవసాయ కార్మిక సంఘ మండల అధ్యక్షుడు కొరం రవి, నాగరాజు, రాము, రాజనాల, మధు, తదితరులు పాల్గొన్నారు.

# జ్వరాల నియంత్రణకు పటిష్ట చర్యలు

**జిల్లా వైద్యాధికారి గీతాబాయి**



పెదఅవుటపల్లి తంబినగర్లో పర్యటిస్తున్న డీఎం అండ్ హెచ్‌వో డాక్టర్ గీతాబాయి

**ఉంగుటూరు, ఆగస్టు 10 :** గ్రామాల్లో ప్రబలుతున్న జ్వరాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా వైద్యాధికారి (డీఎం అండ్‌హెచ్‌వో)డాక్టర్ గీతాబాయి అన్నారు. పెదఅవుటపల్లిలో విజృంభిస్తున్న విషజ్వరాలు అనే శీర్షికన ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన వార్తకు స్పందించిన డీఎం అండ్ హెచ్‌వో గ్రామాన్ని శనివారం ఉదయం ఆకస్మికంగా సందర్శించారు. స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారులు, సిబ్బందితో కలిసి జ్వరాలు ఎక్కువగా నమోదైన తంబినగర్‌లో క్షేత్రస్థాయిలో పర్యటించారు. టైఫాయిడ్ జ్వరపీడితుల ఇళ్లకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. కలుషితమైన నీటిని తాగటం వల్లనే టైఫాయిడ్ వచ్చిందని, కాచి, చల్లార్చిన నీటిని తాగాలని, పరిసరాలు పరిశుభ్రంగా వుంచుకోవాలని స్థానికులకు సూచించారు. ఈ క్రమంలో జ్వరాల కట్టడికి స్థానిక పంచాయతీ అధికారులు, వైద్యఆరోగ్యశాఖ బృందం తీసుకుంటున్న చర్యలపై ఆరా తీసిన ఆమె పంచాయతీ ద్వారా ఇంటింటికీ సరఫరా చేస్తున్న నీటితో పాటు ప్రైవేట్ మినరల్ వాటర్‌ప్లాంట్లలో నీటిని పరీక్షించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం ఆరోగ్యసిబ్బంది ఇంటింటా చేస్తున్న ఫీవర్ సర్వేను పరిశీలించి కొంతమందికి సాధారణ జ్వరాలు ఉన్నట్లు గుర్తించారు. సీజనల్ వ్యాధుల వ్యాప్తిని అరికట్టేందుకు పంచాయతీ, వైద్యఆరోగ్యసిబ్బంది సమన్వయంతో కలిసి పని చేయాలని ఆదేశించారు.

### మెరుగైన వైద్యసేవలందించాలి

స్థానిక పీహెచ్‌సీ సందర్శించిన డీఎంఅండ్‌హెచ్‌వో ఆస్పత్రిలోని అన్ని విభాగాలను పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు. ప్రజలకు అందిస్తున్న వైద్యసేవలపై ఆరా తీసిన ఆమె ఈ సందర్భంగా వైద్యసిబ్బందికి పలు సూచనలు చేశారు. డెంగ్యూ, టైఫాయిడ్ కేసులు నిర్ధారించడంలో అప్రమత్తంగా వుంటూ, జ్వరపీడితులకు మెరుగైన వైద్యసేవలందించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈకార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ కరీముల్లా మొహీనుద్దీన్, డాక్టర్ సుజిత, హెచ్‌ఎస్. చంద్రశేఖరరావు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

### వీరవల్లి పీహెచ్‌సీ ఆకస్మిక తనిఖీ

**హనుమాన్‌జంక్షన్‌రూరల్ :** ప్రజలకు మెరుగైన అత్యవసర వైద్య సేవలందించేందుకు సిబ్బంది ఎల్లప్పుడూ అందు బాటులో ఉండాలని డీఎంహెచ్‌ఓ గీతాబాయి సూచించారు. వీరవల్లి పీహెచ్‌సీని శనివారం ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. ఫీవర్‌సర్వే, అనుప త్రి రికార్డులను పరిశీలించారు. ఔట్ పేషెంట్ విభాగాన్ని, ప్రసూతి విభా గాన్ని పరిశీలించి శానిటేషన్, నిర్వహణ తీరును తనిఖీ చేశారు. మెడిసిన్ స్టాక్ రూమ్‌ను పరిశీలించి రోగులకు అందజేసే మందుల గురించి అడిగి తెలుసుకున్నారు. వాతావరణ మార్పుల వల్ల వచ్చే సీజనల్ వ్యాధులైన డయేరియా, మలేరియా, తదితర వ్యాధులపై గ్రామ స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రతి గ్రామం లోను ఫీవర్‌సర్వే నిర్వహించాలన్నారు. ప్రతి రోజు సర్వే నిర్వహిస్తూ జ్వరపీడితులకు తక్షణం వైద్య పరీక్షలు చేయించుకునేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ డాక్టర్ కిర ణ్మయి, పీహెచ్‌ఎన్ సౌదామణి, ప్రదీప్‌సన్, ఏడు కొండలు, ఫార్మసిస్ట్ త్రివేణి, స్టాఫ్‌నర్స్ సౌధారాణి, పండు, తదితర సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## గ్రామాల సుస్థిర అభివృద్ధే లక్ష్యం

**గుడివాడ డీఎల్పీవో జి.సంపత్‌కుమారి**



ముగింపు సభలో మాట్లాడుతున్న డీఎల్పీవో సంపత్‌కుమారి

**ఉంగుటూరు, ఆగస్టు 10 :** గ్రామీణ ప్రాంతాల సుస్థిర అభివృద్ధి, సమగ్ర సాధికారతకు కంకణబద్ధులై కృషి చేయాలని గుడివాడ డివిజినల్ పంచాయతీ అధికారి (డీఎల్పీవో) జి.సంపత్‌కుమారి సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. పంచాయతీల అభివృద్ధి ప్రణాళికపై స్థానిక స్త్రీశక్తి భవనం మీటింగ్ హాలులో అన్నిగ్రామాల సర్పంచ్‌లు, కార్యదర్శులకు మూడురోజులుగా జరుగుతున్న శిక్షణా కార్యక్రమాలు శనివారంతో ముగిశాయి. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వడ్లమూడి సరోజిని, ఎంపీడీవో ఈ.మహేశ్వరరావు, ఈవోపీఆర్డీ ఎం.అమీర్‌బాషా, సూపరింటెండెంట్ నిమ్మగడ్డ బసవయ్య, సర్పంచ్‌లు, గ్రేడ్-1, గ్రేడ్-5 పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. సీజనల్ జ్వరాలతో వణుకుతున్న పెదఅవుటపల్లి గ్రామాన్ని డీఎల్పీవో జి.సంపత్ కుమారి శనివారం సాయంత్రం సందర్శించారు. గ్రామ సర్పంచ్ బాణావతు తిరుపతమ్మ, పంచాయతీ కార్యదర్శి బి.దీప్తితో కలిసి గ్రామంలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో గ్రేడ్-5 సెక్రటరీ సీహెచ్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

### ముగిసిన శిక్షణ తరగతులు



ఉయ్యూరులో..

**ఉయ్యూరు :** మండల పరిషత్ కార్యాలయంలో మూడు రోజుల పాటు జరిగిన గ్రామపంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లకు రిఫ్రెషర్ శిక్షణ తరగతులు శనివారం ముగిసాయి. 15వ ఆర్థిక సంఘం నిధులు ఎలా వినియోగించాలి, గ్రామా ల్లో పారిశుధ్యం, తాగునీటి సరఫరాపై అధికారులు వివరించారు. చెత్త నుంచి సంపద తయారీ ద్వారా గ్రామ పంచాయతీలకు ఆదాయ వనరులు తదితర అంశాలపై ఏవో డి. శకుంతల, ఈఓపీఆర్డీ ఏ. కిరణ్మయి, సెక్రటరీ లక్ష్మణరావు వివరించారు. సర్పంచ్‌లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# చెత్తసంపద కేంద్రాలతో ఆదాయం



వర్మీ కంపోస్ట్ ఎరువుల తయారీపై అవగాహన కల్పిస్తున్న అల్లాపురం ఇన్‌చార్జి సెక్రటరీ సత్యంబాబు

**ఉంగుటూరు, ఆగస్టు 10 :** గ్రామాల్లో నెలకొల్పిన చెత్తనుంచి సంపద తయారీ కేంద్రాల(ఎస్‌డబ్ల్యూపీసీలు)ను వినియోగంలోకి తీసుకురావడంద్వారా పంచాయతీలకు కొంత ఆదాయం సమకూరటంతోపాటు గ్రామాలు చెత్తరహితంగా మారతాయని ఈవోపీఆర్డీ ఎం. అమీర్‌బాషా అన్నారు. పంచాయతీ వార్షిక అభివృద్ధి ప్రణాళికపై సర్పంచ్‌లు, కార్యదర్శులకు మూడురోజుల శిక్షణా కార్యక్రమంలో భాగంగా చివరిరోజైన శనివారం మధ్యాహ్నం ఫీల్డ్ విజిట్ చేశారు. గన్నవరం మండలంలోని అల్లాపురం చెత్తసంపద కేంద్రాన్ని సందర్శించిన సర్పంచ్‌లు, కార్యదర్శుల బృందం అక్కడ తడి,పొడి చెత్తనుంచి తయారు చేసిన వానపాముల ఎరువు (వర్మీకంపోస్ట్)ను పరిశీలించారు. ఈ సందర్భంగా వర్మీ కంపోస్ట్ ఎరువు తయారీ గురించి స్థానిక పంచాయతీ కార్యదర్శి సత్యంబాబు శిక్షణార్థుల బృందానికి అవగాహన కల్పించారు.

## విద్యార్థులను ప్రోత్సహించటమే విశాఖ బ్యాంకు లక్ష్యం



విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేస్తున్న సత్యనారాయణ మూర్తి

**గన్నవరం, ఆగస్టు 10 :** ప్రతిభావంతులైన విద్యార్థుల ఉన్నత చదువే లక్ష్యంగా తమ బ్యాంకు పనిచేస్తుందని విశాఖ కో-ఆపరేటీవ్ బ్యాంక్ డైరెక్టర్ జేవీ సత్యనారాయణమూర్తి అన్నారు. స్థానిక విశాఖ కో-ఆపరేటీవ్ బ్యాంకులో శనివారం ఆ బ్యాంకు సభ్యులైన పిల్లలకు ప్రతిభ పురస్కారాలు అందజేశారు. 10వ తరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన ముగ్గురికి రూ.5వేలు చొప్పున, ఇంటర్‌లో ముగ్గురికి రూ.7500 చొప్పున నగదు అందజేశారు. బ్యాంకు డైరెక్టర్‌లు పివి రమణారావు, సీహెచ్ కోటేశ్వరరావు, గన్నె వెంకట్రావు, బ్యాంకు మేనేజర్ సీహెచ్‌వి రామశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బహుమతులు అభినందనీయం



బహుమతులు సాధించిన విద్యార్థులతో ఎమ్మెల్యే బోడె ప్రసాద్

**ఉయ్యూరు, ఆగస్టు 10 :** రాష్ట్రస్థాయి పోటీ పరీక్షల్లో ప్రతిభ కనపరచి బహుమతులు సాధించడం అభినందనీయమని ఎమ్మెల్యే బోడె ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్రప్రసాద్ అన్నా రు. ఎంకే ఇంగ్లీషు మీడియం స్కూల్ ఆవరణలో శనివారం సరస్వతీదేవి విగ్రహ ప్రతిష్టతో పాటు, ఏసుక్రీస్తు, ముస్లిం మతానికి చెందిన ఫొటోల ఏర్పాటు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇటీవల జరిగిన గోదావరి టాలెంట్ టెస్ట్‌లో బహుమతులు సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, మెడల్స్ అందజేశారు. విద్యతో పాటు అన్నిరంగాల్లో రాణించాలని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. పాఠశాల విద్యార్థులు సాధించిన ఘనతను డైరెక్టర్ ఎంకె బాబు తెలియజేశారు. డీవైఈవో పద్మారాణి, ఉయ్యూరు చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పురుషోత్తపట్నం సచివాలయం ప్రారంభం నేడు

**గన్నవరం, ఆగస్టు 10 :** మండలంలోని పురుషోత్తపట్నం గ్రామ సచివాలయ ప్రారంభోత్సవం ఆదివారం జరుగుతుందని సర్పంచ్ మాదల రోహిణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రూ.43.80 లక్షలతో నిర్మించిన సచివాలయాన్ని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఉదయం 9.20 గంటలకు ప్రారంభిస్తారని ఆమె పేర్కొన్నారు.

## ఉయ్యూరు లయన్స్ క్లబ్‌కు అవార్డుల పంట



అవార్డులతో ఉయ్యూరు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఇస్మాయిల్, సభ్యులు

**ఉయ్యూరు, ఆగస్టు 10 :** ఉయ్యూరు లయన్స్ క్లబ్ 2023-2024 సంవత్సరంలో చేసిన పలు సేవా కార్యక్రమాలకు తొమ్మిది అవార్డులతో పాటు ఉత్తమ అధ్యక్షుడు అవార్డు సాధించి అత్యుత్తమ క్లబ్‌గా నిలిచింది. పోరంకిలో శనివారం శ్రీకృష్ణవేణి విద్యాసంస్థల ఆవరణలో లయన్స్ జిల్లా క్యాబినేట్ గవర్నర్ జెఎన్ శంకర్ గుప్తా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో లయన్స్ ఇంటర్నేషనల్ మాజీ డైరెక్టర్, మాజీ ఎమ్మెల్సీ చిగురుపాటి వరప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని అవార్డులు అందజేశారు. 2023- 2024 సంవత్సరానికి క్లబ్ అధ్యక్షుడిగా ఎండీ ఇస్మాయిల్ జిల్లాలో ప్రతిష్టాత్మకమైన 5 ప్రత్యేక అవార్డులు, మరో నాలుగు వివిధ రకాల అవార్డులు క్లబ్‌కు లభించాయి. బెస్ట్ లయన్స్ ఇమేజెస్ బిల్డింగ్ యాక్టివిటీ అవార్డు అధ్యక్షుడు అందుకోగా నల్లా శ్రీనివాసరావు అత్యుత్తమ సెక్రటరీ, పూర కిషోర్ బెస్ట్ అప్రిసియేషన్ ట్రెజరర్, నూకల వెంకట సాంబ శివరావు జిల్లా క్యాబినేట్ ట్రెజరర్ మహదేవ్ ప్రశంసా పురస్కారం, సీహెచ్‌వీ కుటుంబరాజు లయన్స్ సీనియర్ ప్రతినిధి మహా దేవ్ ప్రశం సా పురస్కారం అందుకున్నారు. లయన్స్ జిల్లా క్యాబినేట్ ముఖ్య ప్రతినిధులు కె.రామ కృష్ణ, చెన్నారెడ్డి, శ్రీనివాసరెడ్డి, చక్రధర్, క్లబ్ రీజినల్ చైర్మన్ బండి జ్యోతి, దినవహి ప్రసాద్ తదితరులు పాల్గొని అవార్డులు అందజేశారు.







### FLAT FOR SALE

★ 3 BHK, 2000 sft., ఇండివిడ్యువల్ ఫ్లోర్, కానూర్ ఉమాశంకర్ నగర్లో, 2 BHK & 2.5 BHK Flats, P&T కోలనీ, 100 అడుగుల రోడ్డు, నియర్ బందర్ రోడ్. సంప్ర: 93904 72429
AJV_3985

» విజయవాడ, LIC కాలనీ, వాటర్ ట్యాంక్ రోడ్డు, 3BHK 2,600 sft, 3వ ఫ్లోర్, East face, 2 Car Parkings, Fully Furnished తో అమ్మకం. సెల్: 98850 09848
AJB-194964

» సింగ్‌నగర్, ఆంధ్రప్రభ కాలనీ, నందమూరి నగర్, మారుతి కార్ల షోరూం వెనుక, షిర్డిసాయి హైట్స్‌లో ఫుల్లీ ఫర్నిషింగ్ 3BHK ఫ్లాట్స్ Total Plinth 1431 sft, 4th Floor, 2 Flats E/F, W/F, Ready to Occupy, 53 లక్షలు, బ్యాంక్ లోన్ సౌకర్యంతో అమ్మకం. సెల్: 98492 42413
AJB-182436

విజయవాడ ముత్యాలంపాడు 60 అడుగుల రోడ్డు సాయిబాబా గుడి దగ్గర, భావన అపార్ట్‌మెంట్, 2BHK 786 sft, UDS: 46 Sq.yd అమ్మబడును. 9866129283, 9440485334.
AJS_174934

### PLOT FOR SALE

» అమరావతికి అత్యంత చేరువలో CRDA వెంచర్‌లో ప్లాట్లు. 70%లోన్ సదుపాయంతో ఇప్పుడే ఇల్లు కట్టుకోవచ్చు. సైట్ విజిట్‌కై సంప్ర: 77949 91455.
AJB -338

» విజయవాడ ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్ట్ దగ్గర APCRDA లే అవుట్‌లో ప్లాట్లు అమ్మకం. చ.గ. రూ. 9,900/-. సంప్ర. 86398 69534, 91103 30208
AJB-337

» VJA, మంగళగిరి, బెంజిసర్కిల్‌కి 5 కి మీ, బందరు రోడ్డు, గన్నవరం, నున్న, కంచికచర్ల శ్రీ గంధం, ఎర్రచందనం మొక్కలతో చ.గ. 1,900/- నుండి 18,500/- ఇళ్ళ ప్లాట్స్. ఫామ్ హౌస్‌ప్లాట్ సెంట్ 1,90,000/- సంప్ర. 73372 42575.
AJB -57

★ హైదరాబాద్ హయత్‌నగర్, కుంట్లూరు, పసుమాముల, గౌరెల్లి, తారమతి పేట్, పెద్ద అంబర్ పేట, అబ్దుల్లాపూర్, పోచంపల్లి శ్రీమిత్ర, కోహెడల్లో ప్లాట్లు కొనబడును. సెల్:9391125860/ 9866288866
AJH-002431

### REAL ESTATE

» AP రాజధాని, అమరావతిలో ల్యాండ్ పూలింగ్ ప్లాట్లు అమ్మదలచినవారు సంప్రదించగలరు (నో మీడియేటర్స్) ✆ 81429 75999
AJB -194798

★ విజయవాడ నున్న ప్రక్కన సూరంపల్లిలో చ.గ.8000/-, మాచవరం SRR కాలేజ్ 80 గ.లలో G+1 ఇల్లు @50 లక్షలు. ఈడుపుగల్లు CRDA లో 115 గ. ప్లాటు అమ్మబడును. 8978500962 / 9440778651
AJH-002604

### ఫర్నిచర్స్ అమ్మకం

» సిటీ ఫర్నిచర్స్, 6 1/2 బీరువా రూ. 7,000/-కే 6 x 4 మంచం + పరుపుతో రూ. 6,800/- కే, డైనింగ్ టేబుల్ + 4 కుర్చీలు రూ. 7,500/-కే, 4 x 2 ఆఫీస్ టేబుల్ రూ. 3,500/- కే, ఐరన్ రాక్ 6 x 3 రూ. 1600/- కే డ్రస్సింగ్ టేబుల్ స్టూల్ తో రూ. 3,000/-కే. న్యూ హోటల్ ఐలాపురం స్టార్ట్ ఎదురు, తాళ్ మ్యూజికల్స్ ప్రక్కన, రామారావువీధి, గాంధీనగర్, VJA-3. ✆ 99661 09136
AJB -182437

### EDUCATION

» TECHNICAL INSTITUTE : రిఫ్రిజిరేషన్, ఎయిర్ కండీషనింగ్, వెంటిలేషన్‌లో ఆసక్తి ఉన్నవారు నేర్చుకొనుటకు లేదా నైపుణ్యం పెంచుకొనుటకు 10th, ITI, Diploma, B.Tech., ఉన్నవారు సంప్ర. 7036777736
AJB-194961

» Free Education in Germany 3 years Course, Age: 18-28 Yrs. (Hospitelity, Food Technology, Nursing, Qul:- Inter. ✆ 91053 69999
AJB -559

» Join M.Com, MA English, MSW - get Scholarships Qualified PG set, B.Sc Comp / Elect, B.Com Comp, BA Ec / Hi / Sp Eng, PLNM Degree College, Cont : 91774 08565.
AJG-191800

### ఇంటి స్థలం అమ్మకం

» కంకిపాడు బస్టాండు కు సమీపంలో 80 ఎకరాల గేటెడ్ కమ్యూనిటీ నందు 30కి పైగా సౌకర్యాలతో N-W కార్నర్ 222 చ.గ. స్థలం అమ్మకం. రూ. 24,000/- చ.గ. (నెగోషియబుల్) 9394870425
AJB-194832

### TO - LET

» Deluxe Executive 4 bedroom, 2850 sft Apartment for rent near Aayush Hospital. North Facing building and North east veedhisula. Contact at 7013271906 or 6301363779.
AJB -194972

» Deepthi Rentals VJAలో ఇళ్ళు, అపార్ట్‌మెంట్స్‌లు, ఆఫీసులు గెస్ట్‌హౌసులు, గోడౌన్లు అద్దెకు కావాలన్నా - ఇవ్వాలన్నా. ✆ 99088 27518
AJB -176

» హాస్టల్స్‌కు 1st & 2nd ఫ్లోర్స్ 12 బెడ్ రూమ్స్ + బాత్ రూమ్స్, 2nd ఫ్లోర్ 2600 Sft + పార్కింగ్. బ్యాంక్స్, ఆఫీసు, ఇనిస్టిట్యూట్స్‌లకు అద్దెకు ఇవ్వబడును. చుట్టుగుంట, విజయవాడ. సంప్ర. : 94905 11849
AJB-182443

### TO-LET COMMERCIAL

» VJA, భవానీపురం - గొల్లపూడి హైవేకు దగ్గర్లో 35,000 SFT గల G+4 ఫ్లోర్స్ హాస్పిటల్స్, స్కూల్స్, హాస్టల్స్, C & F గొడౌన్స్‌ను అద్దెకు కలదు ✆ 92472 15437
AJB -194796

### PROPERTY TO RENT

★ Deluxe Executive 4 bedroom, 2850 sft Apartment for rent near Aayush Hospital. North Facing building and North East Veedhisula. Contact at 7013271906 or 6301363779 AJH-0610

### HOUSE FOR SALE

» గొల్లపూడి, బెరికం కాలనీ లో గ్రౌండ్ ఫ్లోర్ గోడౌన్ & 1st ఫ్లోర్ రెసిడెన్సీ కి ఉపయోగపడే, నెలకు 50,000/- అద్దెలు వచ్చు 250 చ.గలో నిర్మించిన G+1 బిల్డింగ్‌అమ్మబడును. 98487 83457
AJB-3827

» విజయవాడ, ప్రకాష్ నగర్ లో పుచ్చలపల్లి సుందరయ్య స్కూల్ ఎదురు సందులో Park ఎదురుగా G+2 ( 2 BHK ) ఇండివిడ్యువల్ హౌస్ అమ్మకం. దక్షిణం పేస్. : 78932 99337
AJB -3953

### HEALTH CARE

» మీరు / మీ ఆప్తులు మితిమీరిన త్రాగుడు నుండి బయటపడాలనుకుంటే, పూర్తిగా ఉచిత సాయానికై ఆల్కహాలిక్స్ ఎనానిమస్‌కు రండి. ✆ 86880 34636, 96189 45496
AJB -194534

### జ్యోతిష్యం

» శ్రీశైలం అరికేశ్వరం శ్రీ అథర్వణీయ పీఠమ్ వారి శ్రీ శివశక్తి జ్యోతిష్యం & వాస్తు దోష నివారణ పరిహార పీఠమ్, వరలక్ష్మీ పూజలు చేయించబడును. సత్యనారాయణపురం, విజయవాడ. 94414 95111
AJB-182446

### VEHICLE FOR SALE

» AP-39 - NN 0610 KIA Carens G1.46 MT Model 2022 వాహనము 16-08-2024న ఉదయం 10.30 ని.లకు అమ్మబడును. వివరములకు అరుణా ఫైనాన్స్ లిమిటెడ్ ✆ 80743 82228, 89779 29091
AJB -562

### FINANCE

గవర్నమెంట్ ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు సులభ వాయిదా పద్ధతిలో ఫైనాన్స్ చేయబడును. సిబిల్ చూడబడదు. Govt. Reg.No.136/2009. Cell: 9666547338
AJD:186727

### AUTOMOBILE

» అతి తక్కువ రూ. 1/- వడ్డీతో నూతన మరియు సెకండ్ హ్యాండ్ 2 వీలర్స్ వాహనములపై ఫైనాన్స్ సౌకర్యం. లక్ష్మి దియా ఆటో ఫైనాన్సియర్స్, డోర్ నెం. 30-22-116, ఐకాన్ పబ్లిక్ స్కూలు ఎదురు, సీతారామపురం, ఏలూరు రోడ్డు, విజయవాడ. ఫోన్ నెం. : 0866 - 2441578, 89851 04667, 98487 06101, 99204 89863
AJB -195

### మా చిత్రంలో నటించే అవకాశం

AJH-002567

### పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి










## బ్రాయిలర్ ధరలు



| అమరావతి | (రూ.లలో) |
|---|---|
| బ్రాయిలర్ బర్డ్ | 92, 101, 112 |
| చికెన్ విత్ స్కిన్ | 178 |
| చికెన్ స్కిన్‌లెస్ | 188 |

**నెక్ కోడిగుడ్డు ధర**

విజయవాడ జోన్ రైతు ధర రూ.4.50

## సుబ్బారాయుడి సేవలో దేవదాయశాఖ జాయింట్ కమిషనర్

**మోపిదేవి, ఆగస్టు 10:** సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయాన్ని శనివారం దేవదాయశాఖ జాయింట్ కమిషనర్ చంద్రశేఖర్ ఆజాద్ దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, అర్చక బృందం ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. నాగపుట్టలో పాలుపోసి స్వామిని దర్శించుకుని విశేష పూజలు చేశారు. అర్చక బృందం వేదమంత్రాలతో ఆశీర్వచనం పలికి శేషవస్త్రాలతో సత్కరించారు. స్వామి చిత్రపటం, ప్రసాదాలను ఆజాద్ దంపతులకు ఆలయ పర్యవేక్షకుడు బి.సత్యనారాయణ అందజేశారు.



చంద్రశేఖర్ ఆజాద్‌కు స్వామి చిత్రపటం, ప్రసాదాన్ని అందజేస్తున్న సత్యనారాయణ



కృష్ణప్రసాద్‌ను అభినందిస్తున్న కాగిత వెంకట్రావు క్లాస్‌మేట్లు

## కాగిత వెంకట్రావు ఆశయాలు నెరవేర్చండి

**● ఎమ్మెల్యే కృష్ణప్రసాద్‌కు వెంకట్రావు క్లాస్‌మేట్ల సూచన**

**పెడన, ఆగస్టు 10:** కాగిత వెంకట్రావు ఆశయాలు నెరవేర్చేలా పనిచేయాలని, ఎమ్మెల్యేగా మంచిపేరు తెచ్చుకోవాలని ఆయన కుమారుడు ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్‌కు పెడన జడ్పీ హైస్కూల్‌లో వెంకట్రావుతో పాటు చదువుకున్న క్లాస్‌మేట్లు సూచించారు. శనివారం బంటుమిల్లి మండలం నాగేశ్వరరావుపేటలోని కాగిత నివాసంలో కృష్ణప్రసాద్‌ను కలిసి అభినందనలు తెలిపి సత్కరించారు. కృష్ణప్రసాద్ భవిష్యత్తులో రాజకీయంగా మరింత ఎత్తు ఎదగాలని వారు ఆకాంక్షించారు. అభినందించిన వారిలో చాకర జాముల అల్లు_రయ్యా, నందం మహేష్, పాపిశెట్టి నరసయ్యా వార్త చినమహేష్, మాదాసు బాబూ రావు, వనకృష్ణ ఉన్నారు.

## యానాదుల అభ్యున్నతికి కృషి: కాగిత కృష్ణప్రసాద్

**బంటుమిల్లి:** యానాదుల అభ్యున్నతికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ హామీ ఇచ్చారు. ముంజులూరులో శనివారం మచిలీపట్నం రోటరీ ఆధ్వర్యంలో యానాదులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. యానాదులకు సంక్షేమ పథకాలు అందించేందుకు అవసరమైన ధ్రువీకరణపత్రాలను మంజూరు చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. యానాదుల నివాస ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్లు, మంచినీరు, సొంత గృహాలు నిర్మిస్తామని తెలిపారు. ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వైద్యులు సుబ్రహ్మణ్యం, శాంతి వివరించారు. అర్తమూరు, పెంటదిబ్బ, ముంజులూరు ప్రాంతాలకు చెందిన యానాదులు పాల్గొన్నారు. కూనపరెడ్డి వీరబాబు, అనుపమ, జ్యోతి పాల్గొన్నారు.

## ఎస్సీ బాలికల వసతిగృహానికి ఇన్వర్టర్ బహూకరణ



వసతిగృహ అధికారికి ఇన్వర్టర్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే బుద్ధప్రసాద్

**కోడూరు, ఆగస్టు 10:** పూర్వ విద్యార్థులను సేవా మార్గంలో నడిపిస్తున్న నాగభూషణం మాస్టారు అభినందనీయుడని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ప్రశంసించారు. శనివారం మోపిదేవిలోని ప్రభుత్వ ఎస్సీ బాలికల వసతిగృహానికి ఉల్లిపాలెం ఎంపీయూపీ స్కూల్ ఉపాధ్యాయుడు కాశీభొట్ల నాగభూషణం వద్ద చదువుకున్న పూర్వ విద్యార్థి, దుబాయ్‌లో సీఏగా స్థిరపడిన నర్రా పవన్‌చంద్ అందజేసిన రూ.30 వేలతో కొనుగోలు చేసిన నూతన ఇన్వర్టర్‌ను ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ చేతులమీదుగా హాస్టల్ వెల్ఫేర్ అధికారి శివనాగ లక్ష్మికి అందజేశారు. ఎంఈవో టి.వి.ఎం.రామదాసు, గుడివాక శేషుబాబు, కటికల వసంత్, చిలకా శ్రీనుబాబు పాల్గొన్నారు.

### లంకమ్మ ప్రసాద్‌కు పరామర్శ

**అవనిగడ్డ:** అశ్వారావుపాలెం సర్పంచ్ పంచ్రాజు లంకమ్మ ప్రసాద్‌ను శనివారం ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, మండలి వెంకట్రామ్ పరామర్శించారు. ఇటీవల శస్త్రచికిత్స చేయించుకుని ఇంటి వద్ద కోలుకుంటున్న ప్రసాద్‌ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మాజీ సర్పంచ్ కొండవీటి మస్తానరావు తదితరులు పాల్గొన్నారు.

## దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి



నిరసన తెలుపుతున్న దళిత క్రైస్తవులు

**పెడన, ఆగస్టు 10:** దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆలిండియన్ క్రిస్టియన్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఫెడరేషన్ నాయకులు అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. నిరసనలో డానియేల్, పి.దేవదానం, జక్కుల ఆనంద్, టి.ఇమ్మానుయేల్, ఉదాల ఆశీర్వాదం పాల్గొన్నారు.

## బందరులో రెండిళ్లలో చోరీ

**మచిలీపట్నం టౌన్, ఆగస్టు 10:** కేవీఆర్ పార్కు సమీపంలో వేసిన తాళాలు పగులగొట్టి రెండు ఇళ్లలో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. పోలీసుల కథనం ప్రకారం పింగళి వెంకటరమణరావు కుటుంబ సభ్యులు మృతిచెందడంతో అద్దె ఇంటిని వదిలిపెట్టి వారం రోజులుగా వేరే చోట ఉంటున్నారు. ఇంటికి తాళాలు వేసి వెళ్లారు. శనివారం ఆయన ఇంటికి వచ్చి చూసే సరికి తాళాలు పగులగొట్టి ఉన్నాయి. రూ.35వేల విలువైన వెండి, బంగారు ఆభరణాలు చోరీ అయ్యాయి. ఎస్‌ఐ మణికంఠ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పక్కనే ఉన్న మరో ఇంటి తాళాలు పగులగొట్టి ఉన్నాయని, ఆ ఇంటికి చెందిన వారు హైదరాబాద్‌లో ఉండటం వల్ల ఇంకా రెండో ఫిర్యాదు అందలేదని తెలిపారు.

## ఉప్పులేటి కల్పన కార్యాలయంలో అగ్నిప్రమాదం

**● ఫర్నిచర్ దగ్ధం..మంటలు అదుపుచేసిన అగ్నిమాపక సిబ్బంది**

**పామర్రు, ఆగస్టు 10:** విజయవాడ రోడ్డులోని వాణి సదన్ అపార్ట్‌మెంట్‌లో మాజీ ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన కార్యాలయంలో శనివారం విద్యుదాఘాతం వల్ల అగ్నిప్రమాదం జరిగింది. కార్యాలయ ఫర్నిచర్ పూర్తిగా దగ్ధమైంది. అగ్నిమాపక శాఖ సిబ్బంది మంటలను అదుపుచేశారు. విద్యుత్ ఇన్నర్ కేబుల్‌వైర్లు షార్ట్ అయ్యాయని, నష్టం రూ.పదివేలుగా అంచనా వేశామని అగ్నిమాపకశాఖ సిబ్బంది తెలిపారు.

## నేడు ఉచిత వైద్య శిబిరం

**గుడ్లవల్లేరు, ఆగస్టు 10:** లయన్స్ క్లబ్ ఆఫ్ గుడ్లవల్లేరులో ఉచిత మధుమేహ వ్యాధి చికిత్సా శిబిరాన్ని ఆదివారం నిర్వహిస్తామని శిబిరం కో-ఆర్డినేటర్ మూల్పూరి సుధాకర్ తెలిపారు. డాక్టర్ రజని వైద్యసేవలందిస్తారని ఆయన పేర్కొన్నారు.



మచిలీపట్నంలో శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న జడ్పీ సీఈవో ఆనందకుమార్, వేదికపై బందరు ఎండీవో ఎ.బాలకృష్ణారావు



చల్లపల్లిలో సంపద తయారీకేంద్రం వద్ద ఇన్‌చార్జి ఈవోఆర్డీ, సర్పంచ్‌లు, కార్యదర్శులు



మొవ్వలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

# పారిశుధ్యంపై దృష్టి సారించండి

**వర్మీ కంపోస్టు కేంద్రాలను గ్రామాలకు ఆదాయ వనరుగా మార్చుకోండి: జడ్పీ సీఈవో ఆనంద్ కుమార్ ● ముగిసిన సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శుల శిక్షణ**

**మచిలీపట్నం టౌన్, ఆగస్టు 10:** "గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పిలుపు మేరకు గాంధీజీ కలలు కన్నట్టు గ్రామాలు స్వయం సమృద్ధి సాధించేలా తీర్చిదిద్దాలి." సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు జడ్పీ సీఈవో ఆనంద్‌కుమార్ సూచించారు. బందరు ఎండీవో కార్యాలయంలో మూడు రోజులుగా సర్పంచ్‌లు, కార్యదర్శులకు నిర్వహిస్తున్న శిక్షణ తరగతుల ముగింపు సందర్భంగా శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వ్యర్థ పదార్థాల నుంచి ఆదాయ వనరులు ఎలా సమకూర్చుకోవాలో వివరించారు. తడి చెత్తతో వర్మీ కంపోస్టు తయారీపై అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ పదార్థాల వాడకం వల్ల వచ్చే అనర్థాలను గ్రామీణ ప్రజలకు వివరించాలన్నారు. వాయు కాలుష్యం, జల కాలుష్యం, నీటి కాలుష్యాలు జరగకుండా చూడాలన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా చేపట్టబోయే కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన పెంచాలన్నారు. బందరు మండలాన్ని జిల్లాలో అన్ని రంగాల్లో ముందుండేలా చూడాలని బందరు ఎంపీడీవో ఎ.బాలకృష్ణారావు సూచించారు. రిసోర్సు పర్సన్లు సుకుమార్, సతీష్ శ్రీహరి, జానకి, నరసింహారావు, సర్పంచ్‌లు, కార్యదర్శులు మాట్లాడారు. తమ గ్రామాల్లో వైఫై సరిగా అందడం లేదని వాడపాలెం, తదితర గ్రామాల కార్యదర్శులు తెలిపారు. తగినన్ని నిధులు విడుదల చేయాలని సర్పంచ్‌లు కోరారు.

### గ్రామాల అభివృద్ధికి కృషిచేయండి

**గుడివాడ రూరల్:** గ్రామాల అభివృద్ధికి సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, కార్యదర్శులు సమష్టిగా కృషి చేయాలని ఎంపీపీ గద్దె పుష్పరాణి సూచించారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, కార్యదర్శులకు మూడు రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణ తరగతుల ముగింపు సమావేశంలో ఎంపీపీ ప్రసంగించారు. పంచాయతీల్లో అభివృద్ధి పనులకు అధికారులు ప్రాధాన్యమివ్వాలన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి పనులు నిర్వహించాలని సూచించారు. జడ్పీటీసీ సభ్యుడు గోళ్ల రామకృష్ణ, ఎంపీడీవో కె.జ్యోతి, వివిధ శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.



గుడివాడ మండల కార్యాలయంలో శిక్షణ ముగిశాక ఎంపీపీ, ఎంపీడీవో, జడ్పీటీసీలతో సర్పంచ్‌లు, కార్యదర్శులు

### సర్పంచ్‌లు, కార్యదర్శులకు సర్టిఫికెట్లు

**నందివాడ:** మూడు రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణలో భాగంగా గ్రామ పంచాయతీల విధులు, సీసీ చార్జీల చెల్లింపులు, ఎల్‌ఈడీ లైట్ల నిర్వహణపై ఇన్‌చార్జి ఎంపీడీవో కోటేశ్వరరావు, ఈవోపీఆర్డీ శ్రీనివాసరావు వివరించారు. శిక్షణ పొందిన సర్పంచ్‌లకు పంచాయతీ కార్యదర్శులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఎం.ఎల్.సి నాగలక్ష్మి, డీఈవో రేఖ, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### సంపద సృష్టితోనే గ్రామాల అభివృద్ధి

**కూచిపూడి:** సంపదను సృష్టించుకుంటేనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని ఎండీవో చంద్రశేఖరరావు పేర్కొన్నారు. మొవ్వ మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్‌లకు, ఎంపీటీసీ సభ్యులకు, కార్యదర్శులకు నిర్వహిస్తున్న శిక్షణ తరగతులు శనివారంతో ముగిశాయి. పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు, పారిశుధ్య, ఘన, వ్యర్థాలు, వీధిలైట్ల నిర్వహణపై శిక్షణ ఇచ్చారు. మొవ్వలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు పరిశీలించి ఆ ప్రాంగణంలో మొక్కలు నాటారు.

### సంపద తయారీ కేంద్రం వద్ద శిక్షణ

**చల్లపల్లి:** గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ, తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించటం, వర్మీ కంపోస్ట్ తయారీ ద్వారా సంపద తయారు చేయడంపై సర్పంచ్‌లు, కార్యదర్శులు ప్రత్యేక దృష్టిసారించాలని చల్లపల్లి, మోపిదేవి ఇన్‌చార్జి ఎంపీడీవోలు బూరేపల్లి అశోక్‌కుమార్, రామలింగేశ్వరరావు సూచించారు. శిక్షణ కార్యక్రమాల ముగింపు రోజైన శనివారం చల్లపల్లి సంపద తయారీ కేంద్రం వద్ద చల్లపల్లి, మోపిదేవి మండలాల సర్పంచ్‌లు, కార్యదర్శులకు శిక్షణ ఇచ్చారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ, వర్మీ కంపోస్ట్ తయారీ విధానాలను వివరించారు. వర్మీ కంపోస్ట్‌ను కిలో పది రూపాయల చొప్పున విక్రయించి పంచాయతీకి అదనపు ఆదాయాన్ని సమకూర్చుకోవాలని సూచించారు. చల్లపల్లి, లక్ష్మీపురం సర్పంచ్‌లు పైడిపాముల కృష్ణకుమారి, కొల్లూరు కోటేశ్వరరావులతోపాటు చల్లపల్లి, మోపిదేవి మండలాల సర్పంచ్‌లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఘనంగా యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం



నాగాయలంకలో వేడుకల్లో పాల్గొన్న యూటీఎఫ్ నేతలు

**నాగాయలంక, ఆగస్టు 10:** ఉపాధ్యాయుల హక్కులు, బాధ్యతల కోసం నిరంతరం పోరాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి అవిశ్రాంత పోరాటం చేస్తున్న ఏకైక సంఘం యూటీఎఫ్ అని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి గోపాలకృష్ణ తెలిపారు. యూటీఎఫ్ భవన్‌లో శనివారం ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. యూటీఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. రాష్ట్రంలోనే అతి పెద్ద సంఘంగా ఉంటూ ఉపాధ్యాయుల ఉన్నతికి పాటుపడుతూ, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల విద్యాభివృద్ధికి సమాజ శ్రేయస్సుకు పాటుపడుతుందని గోపాలకృష్ణ తెలిపారు. నాయకులు ఎం.వెంకటేశ్వరరావు, టి.శ్రీనుబాబు, బి.సాంబశివరావు, ఎస్.సురేష్‌బాబు, యు.శ్రీనివాస్, పి.వెంకటేశ్వరరావు, బి.హనుమాన్, ఎం.శ్రీను, అనిల్, కేవీ శేషారావు, డి.రాధాకృష్ణ పాల్గొన్నారు.

### ఉపాధ్యాయ సమస్యలపై నిరంతర పోరాటం

**గుడివాడ:** ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాడుతూ, పరిష్కార వేదికగా యూటీఎఫ్ నిలిచిందని యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షుడు నీలం ప్రభాకర్ అన్నారు. శనివారం యూటీఎఫ్ కార్యాలయంలో యూనియన్ ఏర్పడి 50 ఏళ్లు పూర్తైన సందర్భంగా యూటీఎఫ్ పతాకాన్ని పూర్వ జిల్లా కార్యదర్శి కేవీ సుబ్బారావు ఆవిష్కరించారు. ఆనాటి ఉపాధ్యాయుల త్యాగాల ఫలితమే నేడు ఉపాధ్యాయులు ఫలాలను అనుభవిస్తున్నారన్నారు. యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎల్.నరేంద్ర, వరలక్ష్మి, రాష్ట్ర కౌన్సిలర్ సీహెచ్ శ్రీనివాస్, ఆడిట్ కమిటీ సభ్యులు వి.రాజారావు, గుడివాడ పట్టణ, పెదపారుపూడి, గుడ్లవల్లేరు మండలాల బాధ్యులు పాల్గొన్నారు.

## ఇళ్ల బకాయిలు చెల్లించాలి

**● సీపీఎం డిమాండ్**

**గుడివాడ:** 2018-19 ఆర్థిక సంవత్సరంలో ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకం కింద ఇళ్లు నిర్మించిన నియోజకవర్గంలోని 1037 మంది లబ్ధిదారులకు రూ.286 కోట్లు బకాయిలు న్నాయని, వాటిని కూటమి ప్రభుత్వం వెంటనే చెల్లించాలని సీపీఎం పట్టణ కార్యదర్శి ఆర్సీపీ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం సుందరయ్య భవన్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టీడీపీ హయాంలో కట్టిన ఇళ్లు అనే సాకుతో గత వైసీపీ సంబంధం లేనట్టు వ్యవహరించిందని, బిల్లు బకాయిలను చెల్లించకుండా నిర్లక్ష్యం చేసిందని ఆయన ఆరోపించారు. కూటమి ప్రభుత్వం చొరవ తీసుకుని వెంటనే బకాయిలను చెల్లించాలని కోరారు. రేపాని కొండ పాల్గొన్నారు.

## నేడు ప్రజాదర్బార్ రద్దు

**మచిలీపట్నం టౌన్, ఆగస్టు 10:** మంత్రి కొల్లు రవీంద్రకు ఉదయం నుంచి సాయంత్రం వరకు వరుస కార్యక్రమాలు ఉండటం వల్ల ఆదివారం నిర్వహించాల్సిన ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు టీడీపీ సీనియర్ నాయకుడు గొర్రెపాటి గోపీచంద్ తెలిపారు. కొల్లు రవీంద్ర ఆదివారం ఉదయం బందరుకోట కోదండ రామస్వామి ఆలయంలో రాజగోపుర భూమిపూజ, గిలకలదిండి హార్బర్ వద్ద ప్రపంచ బ్యాంకు అధికారుల పర్యటనలో పాల్గొంటారని గోపీచంద్ తెలిపారు.

### పేకాట శిబిరంపై దాడి

**అవనిగడ్డ రూరల్, ఆగస్టు 10:** పులిగడ్డలో పేకాట శిబిరంపై శనివారం పోలీసులు మెరుపు దాడి చేశారు. కొందరు పేకాట ఆడుతున్నట్లు పోలీసులకు సమాచారం అందడంతో ఎస్సై కొప్పిశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సిబ్బంది పేకాట ఆడుతున్న నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.7,080 స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేశారు.

తెలుగు విశ్వవిద్యాలయానికి

## పొట్టి శ్రీరాములు పేరునే కొనసాగించాలి

**అవనిగడ్డ, ఆగస్టు 10:** తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరునే కొనసాగించాలని ఆర్యవైశ్య కృష్ణాజిల్లా సంఘం కార్యదర్శి ఘంటసాల రాజమోహనరావు(కన్నయ్య) శనివారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు పేరును హైదరాబాద్‌లో తెలుగు విశ్వవిద్యాలయానికి పెట్టారని, కానీ తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సురవరం ప్రతాప్ రెడ్డి విశ్వవిద్యాలయంగా మార్చాలనటం సమంజసం కాదన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రిని ఒప్పించటానికి సీఎం చంద్రబాబు చొరవ చూపాలని ఆయన కోరారు.

**CHANGE OF NAME**

I, **VARALAKSHMI** Spouse of No 2609481H Hav Sankara Rao Gandreddi resident of Vaddadi-Vill & PO, Butchayya Peta-Tk, Dist-Anakapalli (New), Visakhapatnam (Old) have changed my name from **VARALAKSHMI** to **GANDREDDI VARALAKSHMI** vide Affidavit dated 28 Jun 2024 before MN Rajakumari, Advacate, Machilipatnam.

దేవదాయ ధర్మదాయ శాఖ : **శ్రీ రామాలయం, సీతనపల్లి**

**చేపల చెరువు చేపల పెంపకం లైసెన్స్ నిమిత్తం టెండర్ (కం) బహిరంగ వేలం పాట ప్రకటన**

కృష్ణాజిల్లా, కృత్తివెన్ను మండలం, సీతనపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ రామాలయంనకు చెందిన కృత్తివెన్ను రెవిన్యూ సీతనపల్లి గ్రామంలో గల రీ.సర్వే.నెం. 130/3, 130/4 లో య. 01-00 ట్లు చేపల చెరువు చేపల పెంపకం లైసెన్స్ నిమిత్తం ప్రభుత్వ GOMS. No. 426 dt. 9-11-2015 ఈ దిగువ షెడ్యూలు దాఖలా టెండర్ (కం) బహిరంగ వేలంపాట నిర్వహించబడుచున్నది.

షెడ్యూల్ వివరములు

| వ నెం. | భూములున్న గ్రామము | భూ స్థితి | రీ సెం. సర్వే | విస్తీర్ణము య. సెం. | ధరావత్తు రూ. | కౌలు కాల పరిమితి | బహిరంగ వేలం జరుగు ప్రదేశము సమయము తేది |
|---|---|---|---|---|---|---|---|
| 1 | సీతనపల్లి, కృత్తివెన్ను రెవిన్యూ | చెరువు | 130/3 130/4 | 1.00 | 10,000/- | 2024-25 నుండి 2026-27 వరకు | ది.21-08-2024 బుధవారం ఉదయం 11 గంటలకు సీతనపల్లి శ్రీరామాలయం వద్ద |

టెండర్ కం బహిరంగ వేలం పాట షరతులు పాట కాలమునందు తెలుపబడును. మిగతా వివరములకు కృత్తివెన్ను గ్రూపు దేవాలయముల కార్యాలయమునందు పనివేళలలో తెలుసుకోవలెను. లేదా కార్యనిర్వహణాధికారి వారి సెల్ నెం. 98666 31608 నందు సంప్రదించగలరు.

సీతనపల్లి, ది. 09-08-2024 సం/- శింగనపల్లి శ్రీనివాసరావు, కార్యనిర్వహణాధికారి, సెల్ : 98666 31608

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

**FLAT FOR SALE**

★ 3 BHK, 2000 sft., ఇండివిడ్యువల్ ఫ్లోర్, కానూర్ ఉమాశంకర్ నగర్లో, 2 BHK & 2.5 BHK Flats, P&T కోలనీ, 100 అడుగుల రోడ్డు, నియర్ బందర్ రోడ్. సంప్ర: 93904 72429
AJV_3985

» విజయవాడ, LIC కాలనీ, వాటర్ ట్యాంక్ రోడ్డు, 3BHK 2,600 sft, 3వ ఫ్లోర్, East face, 2 Car Parkings, Fully Furnished తో అమ్మకం. సెల్: 98850 09848
AJB-194964

» సింగ్‌నగర్, ఆంధ్రప్రభ కాలనీ, నందమూరి నగర్, మారుతి కార్ల షోరూం వెనుక, షిర్డిసాయి హైట్స్‌లో ఫుల్లీ ఫర్నిషింగ్ 3BHK ఫ్లాట్స్ Total Plinth 1431 sft, 4th Floor, 2 Flats E/F, W/F, Ready to Occupy, 53 లక్షలు, బ్యాంక్ లోన్ సౌకర్యంతో అమ్మకం. సెల్: 98492 42413
AJB-182436

విజయవాడ ముత్యాలంపాడు 60 అడుగుల రోడ్డు సాయిబాబా గుడి దగ్గర, భావన అపార్ట్‌మెంట్ 2BHK 786 sft, UDS: 46 Sq.yd అమ్మబడును. 9866129283, 9440485334.
AJS_174934

**HEALTH CARE**

» మీరు / మీ ఆప్తులు మితిమీరిన త్రాగుడు నుండి బయటపడాలనుకుంటే, పూర్తిగా ఉచిత సాయానికై ఆల్కహాలిక్స్ ఎనానిమస్‌కు రండి. ✆ 86880 34636, 96189 45496
AJB -194534

**REAL ESTATE**

» AP రాజధాని, అమరావతిలో ల్యాండ్ పూలింగ్ ప్లాట్లు అమ్మదలచినవారు సంప్రదించగలరు (నో మీడియేటర్స్) ✆ 81429 75999
AJB -194798

**TO - LET**

» Deluxe Executive 4 bedroom, 2850 sft Apartment for rent near Aayush Hospital. North Facing building and North east veedhisula. Contact at 7013271906 or 6301363779.
AJB -194972

» హాస్టల్స్‌కు 1st & 2nd ఫ్లోర్స్ 12 బెడ్ రూమ్స్ + బాత్ రూమ్స్, 2nd ఫ్లోర్ 2600 Sft + పార్కింగ్ బ్యాంక్స్, ఆఫీసు, ఇనిస్టిట్యూట్స్‌లకు అద్దెకు ఇవ్వబడును. చుట్టుగుంట, విజయవాడ. సంప్ర. : 94905 11849
AJB-182443

**PLOT FOR SALE**

» అమరావతికి అత్యంత చేరువలో CRDA వెంచర్‌లో ప్లాట్లు. 70%లోన్ సదుపాయంతో ఇప్పుడే ఇల్లు కట్టుకోవచ్చు. సైట్ విజిట్‌కై సంప్ర: 77949 91455.
AJB -338

» VJA, మంగళగిరి, బెంజిసర్కిల్‌కి 5 కి మీ, బందరు రోడ్డు, గన్నవరం, నున్న, కంచికచర్ల శ్రీ గంధం, ఎర్రచందనం మొక్కలతో చ.గ. 1,900/- నుండి 18,500/- ఇళ్ళ ప్లాట్స్. ఫామ్ హౌస్‌ప్లాట్ సెంట్ 1,90,000/- సంప్ర.73372 42575.
AJB -57

★ హైదరాబాద్ హయత్‌నగర్, కుంట్లూరు, పసుమాముల, గౌరెల్లి, తారమతి పేట్, పెద్ద అంబర్ పేట, అబ్దుల్లాపూర్, పోచంపల్లి శ్రీమిత్ర, కోహెడల్లో ప్లాట్లు కొనబడును. సెల్:9391125860/ 9866288866
AJH-002431

**ఇంటి స్థలం అమ్మకం**

» కంకిపాడు బస్టాండు కు సమీపంలో 80 ఎకరాల గేటెడ్ కమ్యూనిటీ నందు 30కి పైగా సౌకర్యాలతో N-W కార్నర్ 222 చ.గ స్థలం అమ్మకం. రూ. 24,000/- చ.గ (నెగోషియబుల్) 9394870425
AJB-194832

**ఫర్నిచర్స్ అమ్మకం**

» సిటీ ఫర్నిచర్స్, 6 1/2 బీరువా రూ. 7,000/-కే 6 x 4 మంచం + పరుపుతో రూ. 6,800/- కే, డైనింగ్ టేబుల్ + 4 కుర్చీలు రూ. 7,500/-కే, 4 x 2 ఆఫీస్ టేబుల్ రూ. 3,500/- కే, ఐరన్ రాక్ 6 x 3 రూ. 1600/- కే డ్రెస్సింగ్ టేబుల్ స్టూల్ తో రూ. 3,000/-కే. న్యూ హోటల్ ఐలాపురం స్టార్ ఎదురు, తాళ్ మ్యూజికల్స్ ప్రక్కన, రామారావువీధి, గాంధీనగర్, VJA-3. ✆ 99661 09136
AJB -182437

**EDUCATION**

» TECHNICAL INSTITUTE : రిఫ్రిజిరేషన్, ఎయిర్ కండీషనింగ్, వెంటిలేషన్‌లో ఆసక్తి ఉన్నవారు నేర్చుకొనుటకు లేదా నైపుణ్యం పెంచుకొనుటకు 10th, ITI, Diploma, B.Tech., ఉన్నవారు సంప్ర. 7036777736
AJB-194961

**AUTOMOBILE**

» అతి తక్కువ రూ. 1/- వడ్డీతో నూతన మరియు సెకండ్ హ్యాండ్ 2 వీలర్స్ వాహనములపై ఫైనాన్స్ సౌకర్యం. లక్ష్మి దియా ఆటో ఫైనాన్సియర్స్, డోర్ నెం. 30-22-116, ఐకాన్ పబ్లిక్ స్కూలు ఎదురు, సీతారామపురం, ఏలూరు రోడ్డు, విజయవాడ. ఫోన్ నెం. : 0866 - 2441578, 89851 04667, 98487 06101, 99204 89863
AJB -195

**మా చిత్రంలో నటించే అవకాశం**

★ [illegible] నూతన నటీనటులకు [illegible] సెల్.79814033355కు [illegible] Hyd. [illegible]
AJH-002567

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం
GST 5%
REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT
రూ. 220/-
కలర్ 30% EXTRA
మచిలీపట్నం : 99854 11610, గుడివాడ : 99854 09737, చల్లపల్లి : 99854 11331, మైలవరం : 99854 00421, నందిగామ : 99854 11620, నూజివీడు : 99854 02464, తిరువూరు : 99854 09207, ఉయ్యూరు, పామర్రు : 99854 09737

**పాఠకులకు ముఖ్య గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నిర్మించబడిన /క్లెయిమ్స్‌కు, ఇతర్లు వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏబీఎన్





## కళాకారులకు పెన్షన్లు ఇవ్వాలి

**మచిలీపట్నం టౌన్, ఆగస్టు 10:** అర్హులైన పేద కళాకారులకు పెన్షన్లు, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని న్యాయవాది, దుర్గామల్లేశ్వరి కళాపీఠం గౌరవాధ్యక్షుడు లంకిశెట్టి బాలాజీ డిమాండ్ చేశారు. ఇండియన్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు భవిష్య అధ్యక్షతన శనివారం రాత్రి బెల్ ఆడిటోరియంలో నిర్వహించిన దుర్గామల్లేశ్వరి కళాపీఠం వార్షికోత్సవంలో కళాకారుల సమస్యలపై బాలాజీ మాట్లాడారు. కళాకారుల సమస్యలను ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ దృష్టికి తీసుకెళతామని జనసేన నగర అధ్యక్షుడు గడ్డం రాజు అన్నారు. సీనియర్ నటీమణులు మట్టా విజయలక్ష్మి, జి.శివకుమారి, గంధం రాజేశ్వరి, వి.విజయ, సీతాకుమారి, పద్మ, అమ్ముల పార్వతి, సువర్ణ, డి.కమలకుమారి, సాయికుమారి, నాగలక్ష్మి, వరలక్ష్మిలను ఘనంగా సత్కరించారు. అనంతరం కళాకారులు ప్రదర్శించిన దేవనర్తకి నాటకం ప్రేక్షకులను అలరించింది.

### కొండాలమ్మకు సీఐ పూజలు

**గుడ్లవల్లేరు, ఆగస్టు 10:** వేమవరం కొండామ్మ అమ్మవారిని గుడివాడ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సోమేశ్వరరావు దంపతులు దర్శించుకొన్నారు. శనివారం ఆయన కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. సీఐను సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించారు.

### అన్నదానానికి విరాళం

**గుడివాడ:** పాటిమీద భూనీలా సమేత వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో నిర్వహించే అన్నదానానికి శనివారం నందివాడ మండలం తమిరిశకు చెందిన కొమ్మూరి వెంకయ్యనాయుడు, నాగమణి రూ.10,116 చెక్కును అందజేశారు. దాతల పేరున ప్రత్యేక పూజలు చేసి, స్వామి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాన్ని ఆలయ ఈవో నటరాజన్ షణ్ముగం అందజేశారు. భక్తులు పాల్గొన్నారు.

## వీరమ్మ ఆలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన

**గుడ్లవల్లేరు, ఆగస్టు 10:** మామిడికోళ్లలో పునర్నిర్మిస్తున్న వీరమ్మతల్లి ఆలయ శంకుస్థాపన కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. వేదపండితులు గణపతి పూజ, కలశ పూజ, శంకుస్థాపన, వాస్తు హోమం, పూర్ణాహుతి నిర్వహించారు. తోట వెంకటేశ్వరరావు, మండ రాంబాబు, తోట నరేంద్ర, దంపతులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఎయిర్‌పోర్ట్ అభివృద్ధి కమిటీ సభ్యుడు తులసి, జిల్లాపరిషత్ మాజీ వైస్‌చైర్‌పర్సన్ శాయన పుష్పావతి, కుసం హనుమాన్‌ప్రసాద్, చావా కిషోర్, తోట మల్లికార్జునరావు, పొట్లూరి రవికుమార్, మామిడికోళ్ల సర్పంచ్ వర్రే విజయలక్ష్మి, ఉపసర్పంచ్ తోట రాధిక, జనసేన జిల్లా కార్యదర్శి పేర్ని జగన్, నియోజకవర్గ కన్వీనర్ బూరగడ్డ శ్రీకాంత్ పాల్గొన్నారు.

కవయిత్రి సీతారావమ్మ పేరిట

## పద్యకవితా పురస్కారం

**మచిలీపట్నం టౌన్, ఆగస్టు 10:** ప్రముఖ కవయిత్రి ముదిగొండ సీతారావమ్మ పేరిట ఏటా ఒక కవయిత్రికి పద్య కవితా పురస్కారం అందించనున్నట్టు 'సాహితీమిత్రులు' వ్యవస్థాపకుడు డాక్టర్ రావి రంగారావు తెలిపారు. వివేకానంద మందిరంలో దివంగత సీతారావమ్మ సంస్మరణ సభ శనివారం నిర్వహించారు. 20 గ్రంథాలు రాసిన సీతారావమ్మ అష్టావధానం, శతావధానాల్లో పాల్గొనేవారన్నారు. సాహితీమిత్రులు సంస్థ అధ్యక్షుడు లంకిశెట్టి బాలాజీ, గుడివాడ సాహితీమిత్రులు అధ్యక్షుడు వసుధ బసవేశ్వరరావు, భారతీయ సాహిత్య పరిషత్ అధ్యక్షుడు కారుమూరి రాజేంద్రప్రసాద్, ఇండియన్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు భవిష్య, కనకదుర్గ, వారణాసి సూర్యకుమారి, యోగా నందరావు, ఎ.పోతురాజు, రత్నకుమారి, కాత్యాయని, తేజస్వి, ధూర్జటి, జొన్నల వెంకటనాగరాజు, సింగరాజు గోవర్ధన్ మాట్లాడారు.